RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:90 WEDNESDAY ,SEPTEMBER 09,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :90 బుధవారం, సెప్టెంబర్ 09, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణపై చర్చ

●తెలంగాణ నుంచి భారీగా బియ్యం కొనుగోలుకు ఫిలిప్పీన్స్ ఆసక్తి ●బియ్యం ధరలు, నాణ్యత, రవాణా అంశాలపై ఇరుదేశాల చర్చలు ●మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి ●వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లు కల్పించడమే లక్ష్యం ●రైతులు, రైస్ మిల్లర్లు, విత్తన కంపెనీలకు కొత్త అవకాశాలు



**తెలంగాణ పత్రిక:** ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో మంత్రి ఉత్తమ్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడం తోపాటు తెలంగాణ -- ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు మాట్లాడారు. భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందని మంత్రి ఉత్తమ్ వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసర మైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ నుంచి బియ్యం దిగు మతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. మిగతా2లో



# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

**వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ**

**పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం**

**మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్**

**తెలంగాణ పత్రిక:** గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. మిగతా2లో



## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

●బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రచారం చేసే ఛాలెంజ్ ●అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్న కోమటిరెడ్డి ●తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్ష

**తెలంగాణ పత్రిక:** తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదా యాలకు సజీవ ప్రతీక అయిన బతు కమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యా ప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ మిగతా2లో

# మంత్రుల శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా



**కేబినెట్ విస్తరణ ఊహాగానాలపై మహేశ్ గౌడ్ స్పందన**

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై సూచనలు చేశానని వెల్లడి**

**తనకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయమన్న మహేశ్ గౌడ్**

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహా గానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు మిగతా2లో



# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు

●తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి దామోదర రాజనర్సింహ ●స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం ●కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తీర్మానంలో డిమాండ్ ●బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో తీర్మానం

**తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ సమావేశాల కాలం మొత్తం వారిని సస్పెండ్ చేస్తున్నట్లు మండలి ఛైర్మన్ ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తాతా మధు, నవీన్ కుమార్‌లపై కాంగ్రెస్ పక్షం తీవ్ర ఆగ్రహం మిగతా2లో



# ఎమ్మెల్యేలతో చావు రాజకీయాలు చేయిస్తారా?

●కేసీఆర్‌ను అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్న ప్రశాంత్ రెడ్డి ●కేసీఆర్ నివాసం ముట్టడి రేవంత్ ఆలోచనే అని ఆరోపణ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను భౌతికంగా అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని... స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2

# వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు

●రైల్వే మంత్రి కీలక ప్రకటన ●వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్ ●2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం ●తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్విని వైష్ణవ్ ●సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం ●గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు 2



# ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు



**వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే వాణిజ్య నిషేధం**

**పాలస్తీనియన్లపై జాతి నిర్మూలన జరుగుతోందన్న బ్రిటన్ విదేశాంగ మంత్రి**

**యూకే నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా మద్దతు.. పలు యూరప్ దేశాలూ ఇదే బాటలో**

**తెలంగాణ పత్రిక:** అంతర్జాతీయ వేదికపై ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లతో వాణిజ్య సంబంధాలపై బ్రిటన్ (యూకే) ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతితో పాటు ఫైనాన్సింగ్, నిర్మాణ రంగం వంటి సేవలను తక్షణమే 2లో



# ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

●ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలైన వైనం ●దట్టమైన బూడిద కారణంగా 8 విమానాశ్రయాలు మూసివేత, 2300 ఫ్లైట్లు రద్దు ●విమానాశ్రయాల్లో చిక్కుకున్న సుమారు 2.70 లక్షల మంది ప్రయాణికులు ●సునామీ ప్రమాదం లేదన్న అధికారులు, లెవెల్-3 హెచ్చరికలు జారీ 2

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణపై చర్చ

ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు, వాణిజ్యాన్ని పెంచాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌తో మంత్రి ఉత్తమ్ మంగళ వారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచడంతో పాటు తెలంగాణ -- ఫిలిప్పీన్స్ మధ్య వాణిజ్యాన్ని మరింత విస్తరించే అవకాశాలపై ఇరువురు మాట్లాడారు. భారతదేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉందని మంత్రి ఉత్తమ్ వివరించారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నా యని తెలిపారు. తెలంగాణ నుంచి బియ్యం దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై కార్యదర్శి లారెల్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. సంబంధిత ప్రభుత్వ సంస్థలు, గుర్తింపు పొందిన దిగుమతిదారులు, ఎగుమతిదారులు, రైస్ మిల్లర్ల భాగస్వామ్యంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే విధానంపై చర్చించామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఫిలిప్పీన్స్‌కు దిగుమతి చేసుకునే బియ్యం అవసరం గణనీయంగా ఉండటం, అంతర్జాతీయంగా బియ్యం సరఫరా చేసే దేశాల సంఖ్యను విస్తరించేందుకు ఆ దేశం ప్రయత్నిస్తుం డటం నేపథ్యంలో ఈ చర్చలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడిందని చెప్పుకొ చ్చారు. పోటీ ధరలు, విశ్వసనీయమైన నాణ్యత, నిర్ణీత సమయంలో సరఫరా చేయగల సామర్థ్యంతో తెలంగాణ దీర్ఘకాలిక భాగస్వామిగా నిలవగలదని ఉత్తమ్ పేర్కొన్నారు. బియ్యం రకాలు, ధరలు, నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానాలు, రవా ణా, ధ్రువీకరణ ప్రక్రియలు, శానిటరీ, ఫైటోశా నిటరీ నిబంధనలపై కూడా చర్చించామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఈ అంశాలను సంబంధిత అధికా రులు, పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించి, వాణిజ్య అవకా శాలను కార్యరూపంలోకి తీసుకురావడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయిం చామని అన్నారు. తెలంగాణ నుంచి మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాలను కొను గోలు చేయడంపైనా కార్యదర్శి లారెల్ ఆసక్తి వ్యక్తం చేశా రని చెప్పారు. దీనిని స్వాగతించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. విత్త నోత్పత్తి, ఆహారశుద్ధి, వ్యవసాయ అనుబంధ రంగా ల్లో తెలంగాణకు బలమైన సామర్థ్యం ఉందని అన్నా రు. ఎగుమతికి అనువైన ఉత్పత్తులు, నాణ్యతా ప్రమా ణాలు, అనుమతులు, ఇతర నియం త్రణ నిబంధ నలను సంబంధిత ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు రంగ ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు అవకాశాలు కల్పించడంతో రైతులు, రైస్ మిల్లర్లు, విత్తన కంపెనీలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని ఇతర వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు. తెలంగాణ రైతులు, వ్యవసాయ పరిశ్రమ లకు స్థిరమైన, లాభదాయకమైన అంతర్జాతీయ మార్కెట్లను సృష్టించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దీర్ఘకాలంపాటు విశ్వసనీయంగా సరఫరా చేయగల ఉత్పత్తి సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక నైపుణ్యం తెలంగాణకు ఉన్నాయని ఉత్తమ్ పేర్కొన్నారు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి సచివాలయంలో ఈ ఛాలెంజ్ అధికారిక పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... షార్ట్ ఫిలింలు, బతుకమ్మ పాటలు, సృజనాత్మక వీడియోల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలనుకునే యువ ఫిలిం మేకర్లకు ఈ ఛాలెంజ్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిబింబించేలా షార్ట్ ఫిలింలను రూపొందించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో యువ దర్శకులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ సమావేశాల కాలం మొత్తం వారిని సస్పెండ్ చేస్తున్నట్లు మండలి చైర్మన్ ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తాతా మధు, నవీన్ కుమార్‌లపై కాంగ్రెస్ పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తీర్మానం స్పీకర్‌పై అగౌరవంగా మాట్లాడటంతో పాటు, అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ నేతల ప్రవర్తనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ, ఎస్సీల చరిత్ర జాతీయ ఆత్మగౌరవంతో ముడిపడి ఉందని, దానిని కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితం చేయకూడదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, కానీ రాజ్యాంగబద్ధమైన పదవులను, వ్యవస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుందని స్పష్టం చేశారు. "స్పీకర్ పదవి ఏ ఒక్క కులానికో, మతానికో సంబంధించినది కాదు. ఆ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని అవమానించడం క్షమించరాని నేరం" అని ఆయన వ్యాఖ్యానించారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నేతల అహంకారం తగ్గలేదని, ప్రజాజీవితంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. మంత్రి దామోదర ప్రవేశపెట్టిన తీర్మానానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పూర్తి మద్దతు తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ తీర్మానం ఆమోదం పొందిన అనంతరం, అధికారిక కాపీని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పంపించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరు ఎమ్మెల్సీలపై మండలిలో చర్యలు తీసుకున్నారు.

# వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

## మంత్రుల శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు..

అంతర్జాతీయ వేదికపై ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లతో వాణిజ్య సంబంధాలపై బ్రిటన్ (యూకే) ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతితో పాటు ఫైనాన్సింగ్, నిర్మాణ రంగం వంటి సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బ్రిటన్ తీసుకున్న ఈ కీలక నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా సైతం మద్దతు ప్రకటించడమే కాకుండా, తాము కూడా ఈ నిషేధంలో భాగస్వామ్యం పంచుకోనున్నట్లు వెల్లడించాయి. వెస్ట్ బ్యాంక్‌లోని పలు ప్రాంతాల్లో 'సెటిలర్ టెర్రరిస్టులు' పాలస్తీనియన్లపై జాతి నిర్మూలనకు పాల్పడుతున్నారని బ్రిటన్ విదేశాంగ మంత్రి ఎడ్ మిలిబాండ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా ప్రజల ఇళ్లను కూల్చివేయడం, రహదారులు, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సమాజం కళ్లముందే పాలస్తీనాలో జరుగుతున్న ఈ పరిణామాల పట్ల తాను సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ఆండీ బర్న్‌హమ్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇజ్రాయెల్ విషయంలో యూకే తన విదేశాంగ విధానంలో తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుగా దీనిని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది బ్రిటన్ ప్రభుత్వం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. బ్రిటన్ నిర్ణయంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తీవ్రంగా స్పందించాయి. ఇది 'తీవ్రమైన తప్పుడు అంచనా' అని, తమ ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడమేనని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ మండిపడ్డారు. "బ్రిటన్ మాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, మేము కూడా బ్రిటన్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి మైక్ హకబీ ఈ చర్యను 'యూదు ప్రజలపై చూపిస్తున్న వివక్ష'గా అభివర్ణించారు. దీనికి ప్రతిగా అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండవచ్చని ఆయన సంకేతాలిచ్చారు. ఈ ఉద్రిక్త పరిణామాల నేపథ్యంలో, బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం ఫోన్లో మాట్లాడినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం..

ఇండోనేషియాలోని సుప్రసిద్ధ అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలవడం తెలిసిందే. సుమారు 25 గంటల పాటు నిరంతరాయంగా లావా, బూడిద వెదజల్లడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విస్ఫోటనం కారణంగా ఆకాశమంతా దట్టమైన బూడిద మేఘాలు అలుముకోవడంతో రవాణా వ్యవస్థ, ముఖ్యంగా విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ అగ్నిపర్వతం 24 గంటల పాటు ఏకధాటిగా లావాను వెలిగక్కింది. ఈ విస్ఫోటానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకాశంలో దట్టమైన బూడిద వ్యాపించడంతో ముందుజాగ్రత్త చర్యగా జకార్తాలోని సోకర్నో-హట్టా, హలిమ్ పెర్దనకుసుమ అంతర్జాతీయ విమానాశ్రయాలతో సహా మొత్తం 8 ఎయిర్‌పోర్టులను తాత్కాలికంగా మూసివేశారు.

## ఎమ్మెల్యేలతో చావు రాజకీయాలు చేయిస్తారా?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను భౌతికంగా అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని... స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చావును కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ముఖంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ నివాసమైన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌పై దాడులు చేస్తామని, 'చావు డప్పు' కొడతామని ఎమ్మెల్యే శంకర్ బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ ఉల్లంఘన అని మండిపడ్డారు. "వెయ్యి డప్పులతో కేసీఆర్ ఇల్లు ముట్టడిస్తామన్నది శంకర్ వ్యక్తిగత మాట కాదు. అది వెనుకుండి నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనే" అని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల వేళ సభ్యులను సభకు రానివ్వకుండా కేసీఆర్ ఫాంహౌస్ కు కాంగ్రెస్ శ్రేణులను పంపి దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు గాను రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను నేరుగా రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ ఈ రకమైన దిగజారుడు వ్యాఖ్యలు చేస్తోందని ఎద్దేవా చేశారు. హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తూ, మాజీ ముఖ్యమంత్రి ప్రాణాలకు హాని తలపెట్టేలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ జరగాలంటే మట్టి వినాయక విగ్రహాల ను ప్రతిష్టించాలి

-పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 08 సెప్టెంబర్



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కోరారు.మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ),మెదక్ జిల్లా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను అదనపు కలెక్టర్ , నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారినీ మాధురి,హౌసింగ్ పీడీ మాణిక్యం, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల అరెస్టులకు నిరసన

-ఆశా వర్కర్ల అరెస్టులు దుర్మార్గం
-హామీ మేరకు రూ.18 వేల కనీస వేతనం చెల్లించాలి
-బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి: సీఐటీయూ

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబరు 8




దమ్మపేట: న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని అడగడం కూడా రేవంత్‌రెడ్డి పాలనలో నేరంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఆశా వర్కర్లకు ఆరు నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల విధులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన బకాయి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఏఎంసీ, పీఎంసీ లక్ష్యాలను రద్దు చేయాలని, ఆశా వర్కర్లకు రూ.50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సునీత, రజిని, సంధ్య, నాగమణి, వరదరాణి, సుజాత, రాధ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానాన్ని సందర్శించిన విద్యార్థులు

ముధోల్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రమైన ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానాన్ని మంగళవారం బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆకుల దినేష్, డా. కిషోర్ లు మట్టి నమూనాల సేకరణ, నేల పరీక్షల ప్రాముఖ్యత, నేల ఆరోగ్యం, పంటల పెరుగుదలలో నేల పోషకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీంతో పాటు పరిశోధన కేంద్రంలో చేపడుతున్న వివిధ పంటల పరిశోధనలు, అధునాతన సాగు పద్ధతులు, విత్తనాల ఎంపిక, పంటల సంరక్షణ విధానాల గురించి శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణం పరిస్థితుల్లో వచ్చే మార్పులు, వర్షపాతం ఉష్ణోగ్రతలు వ్యవసాయంపై పడే ప్రభావం గురించి తెలియజేశారు.ఈ యేడు రైతులకు వ్యవసాయంలో అవలంబించాల్సిన పద్ధతులపై ముందుగానే శాస్త్రవేత్తలు తెలియజేశామన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పరిశోధన కేంద్రంలోని పంటలను పరిశీలించి, శాస్త్రవేత్తల ను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

-హామీ మేరకు రూ.18 వేల కనీస వేతనం చెల్లించాలి
-బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 8




న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ధర్నాకు వెళ్తున్న గంభీరావుపేట ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని అడగడం కూడా రేవంత్‌రెడ్డి పాలనలో నేరంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఆశా వర్కర్లకు ఆరు నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల విధులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన బకాయి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఏఎంసీ, పీఎంసీ లక్ష్యాలను రద్దు చేయాలని, ఆశా వర్కర్లకు రూ.50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ముందస్తు అరెస్ట్ కాబడిన వారిలో రోడ్డ లహరి స్వరూప మమత స్వప్న రాణి శ్రీమతి లత అరుణ జ్యోతి రాణి జ్యోతి సుజాత ఉన్నారు

# హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దైవ దర్శనం



జగిత్యాల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దైవ దర్శనానికి హైదరాబాద్ హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. అంజనారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణ కుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం రంగనాథ్ ను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేసి అర్చకులచే ఆశీర్వచనం పొందారు. జగిత్యాల డి.ఎస్పీ పురుషోత్తం రెడ్డి మల్యాల సిఐ రాజ్ కుమార్ మల్యాల ఎస్సై సందీప్ కుమార్ కొడిమ్యాల ఎస్సై నరేష్ కుమార్ బందోబస్త్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్ ఉప ప్రధాన అర్చకులు రంజీవస్వామి ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్ పరిశీలకులు అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలపై దాడులు

-ఎమ్మెల్యేలపై దాడులను ఖండించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్. 08 : తెలంగాణ పత్రిక:



రాష్ట్రంలో మహిళలపై, మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయించడం అప్రజాస్వామికం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన ఈ విధంగా మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల చేత మహిళలపై దాడులు, మహిళల చీరలు లాగించడమేనా వారికి ఇచ్చే ప్రాధాన్యత అని విమర్శించారు. రాహుల్ గాంధీ నల్ల టీ షర్టులను ధరించి, వాటిపై అధాని, అంబానీల ఫోటోలను ముద్రించి చట్ట సభలకు వెళ్లొచ్చు కానీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీ షర్టులను ధరించి అసెంబ్లీకి రావద్దని అనడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం, మిగిలిన వారికి మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పిచ్చి చేష్టలు మానుకోవాలని అన్నారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం రూపం దాల్చితే ప్రభుత్వం తట్టుకోలేదని హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి పాలనకు నూకలు చెల్లినయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్ చౌరస్తా వద్ద మెరుపు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు బీమా, రైతుబంధు తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. యూరియా సరఫరాపై ఆంక్షలు తొలగించి రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అవమానించిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లడం జగిత్యాల నుంచే ప్రారంభమైంది. రేవంత్‌రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి అనే నినాదం నిజమవుతుంది” అని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో దావ వసంత సురేష్,తాటిపర్తి విజయలక్ష్మి, హరిచరణ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన

-సూర్యాపేట అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ పత్రిక,సూర్యాపేట సెప్టెంబర్ 8



కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా చివరి రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాలతో ఈకార్యక్రమంనిర్వహించారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ కౌన్సిలర్లు ఈద ప్రవీణ్, దంతాల సాయి ప్రియ సందీప్, గండూరి పావని కృపాకర్ మొదలగు బి అర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరు చూపించే వారి జీవితాల్లో వెలుగు నింపవచ్చు సిఐ

-రంజిత్ రారావు




ఓదెల సెప్టెంబర్ 08 తెలంగాణ పత్రిక

41 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఘనంగా నిర్వహించారు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఓదెలలో అత్యధికంగా 280 నేత్రదానాలు 5 అవయవ దానాలు 4 శరీర దానాలు చేసి ఆదర్శంగా నిలిచారని అతిథులు పేర్కొన్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రంజిత్ రావు ఎస్సై సనత్ రెడ్డిల నేత్రదాన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సి.ఐ రంజిత్ రావు స్వయంగా నేత్రదానానికి అంగీకరిస్తూ సంబంధిత విల్ ఫామ్ .సంకల్ప పత్రం నిర్వాహకులకు అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు అనంతరం సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరికి చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు నేత్రదానంపై సమాజంలో విస్తృత అవగాహన కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఫౌండేషన్ టీం సభ్యులు క్యాతం మల్లేశం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు డాక్టర్ వేణు వేణు సారంగం తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి సర్పంచ్



ముథోల్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత-దిగంబర్ చేతుల మీదుగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా సులభతరంగా మార్చేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. వీటి ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ వేగంగా సులభంగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్డులు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, సెక్రటరీ రాజు,రేషన్ డీలర్ మల్లేష్, నాయకులు నగేష్, నారాయణ రెడ్డి లబ్ధిదారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేడుకలు



తానూర్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని విఠలేశ్వరుని ఆలయంలో ఏడు రోజులుగా కొనసాగిన తాళ సప్తహా వేడుకలు మంగళవారంతో ముగిశాయి. ఆలయ ప్రాంగణంలో దయండి కార్యక్రమం నిర్వహించి గ్రామంలో భజన మండలితో ఊరేగింపుగా వెళ్లి భక్తి గీతాలు, కీర్తనలు ,భక్తులు ప్రత్యేక పూజలు మహాహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సచిన్ పాఠక్, ఆలయ కమిటీ అధ్యక్షులు పోశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి







-ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లులో అవసరమైన హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలి
-ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి.. ఓవర్‌లోడ్‌కు అనుమతించవద్దు
-ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, రవాణా, హమాలీలు, గోదాముల లభ్యత, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, నాణ్యత ధ్రువీకరణ, బోనస్, చెల్లింపులు, ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వాహనం కదలికలను క్రమం తప్పకుండా ట్రాక్ చేయాలని, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రవాణా అవసరాల కోసం మాత్రమే ఆ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు. వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ధాన్యం రవాణా చేసే వాహనాల్లో అధిక లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సీజన్‌లో హమాలీల సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ప్రతి రైస్ మిల్లుకు అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి, లోడింగ్, అన్‌లోడింగ్ తదితర ప్రక్రియలకు అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మాయిశ్చర్ మీటర్లు, ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లోని తూకం యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో మెట్రాలజీ శాఖ అధికారులు ముందుగానే తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తూకం, తేమ శాతం పరిశీలన, కొనుగోలు నమోదు, బోనస్, చెల్లింపులు తదితర అంశాలపై వారికి అవసరమైన శిక్షణను ముందుగానే అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల సన్న రకాల ధాన్యానికి బోనస్ అందనున్నందున, అర్హత కలిగిన ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని ఆదేశించారు. నాణ్యత ధ్రువీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రతిపాదించాలని సూచించారు. ప్రతిపాదించిన ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించి, కొనుగోలు కేంద్రాల వారీగా మిల్లులకు అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కేటాయింపులకు సంబంధించి మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగించనున్నామని, కొనుగోలు కేంద్రాల నుంచి అప్‌లోడ్ చేసే ఫొటోలు, వివరాలను సాంకేతికత ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. పాత ఫొటోలను అప్‌లోడ్ చేసి ప్రస్తుత పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు, ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సీజన్‌లో చెల్లింపులకు సంబంధించి కొన్ని సమస్యలు ఎదురైనందున, ఈ సీజన్‌లో అవి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఈ సీజన్ ధాన్యం నిల్వకు కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం స్థలాన్ని ముందుగానే గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న గోదాముల స్థలాన్ని కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు కేటాయించకూడదని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాం సామర్థ్యాన్ని ముందుగానే గుర్తించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచి పనిచేయాల్సి ఉన్నందున కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, హమాలీల నియామకం, రవాణా వాహనాల ఏర్పాటు, జీపీఎస్ ట్రాకింగ్, గోదాముల గుర్తింపు, అవసరమైన పరికరాల ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ తదితర అన్ని ఏర్పాట్లను అక్టోబర్ 1కు ముందే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను ముందుగానే పూర్తి చేసి, అక్టోబర్ 1నుంచి జిల్లాలోని అన్ని ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాల్లో సజావుగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణతో పనిచేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు.అక్టోబర్ 1, 2026న ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు , సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

-రైతులు సాగు చేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలి
-సేంద్రియ, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి
-వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

డిజిటల్ క్రాప్ సర్వేను ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. డిజిటల్ క్రాప్ సర్వే, యూరియా సరఫరా, సేంద్రియ వ్యవసాయం, పంటల సాగు విస్తీర్ణం, రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తమ పరిధిలో సేంద్రియ వ్యవసాయం పెరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు ఏ పంటను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో ఎలాంటి తప్పులు, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.పంటల సాగు పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ నీటి లభ్యత, నేల స్వభావం, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా రైతులకు లాభదాయకమైన పంటలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతులతో నిరంతరం అందుబాటులో ఉంటూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పంటల యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై సాంకేతిక సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతులకు అందుతున్న సేవల అమలును మండలాల వారీగా నిరంతరం పర్యవేక్షించాలని, లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలి

-రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

-భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి

-పుష్కరాలకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

- గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పుష్కరాల కోసం ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.25 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులను సుమారు నాలుగు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. మంథని ఆలయాల సమూహా అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో 15 అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి తదితర ఆలయాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.ఇప్పటికే 10 పనులకు టెండర్లు ఖరారయ్యాయని, డిజైన్ ఆమోదాలు పూర్తయ్యాయని, అవసరమైన పత్రాల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. కాబట్టి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. శంకుస్థాపన కోసం పనులు నిలిపివేయాల్సిన అవసరం లేదని, శంకుస్థాపన కార్యక్రమం తరువాత నిర్వహించినప్పటికీ ముందుగా గ్రౌండ్ లెవల్ పనులను ప్రారంభించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని సూచించారు. పనుల సందర్భంగా రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున కేశఖండనం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్ల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినందున వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాధారణంగా భూసేకరణ ప్రక్రియకు సుమారు 90 రోజుల సమయం పడుతుందని, అయితే పుష్కరాలకు తక్కువ సమయం ఉన్నందున స్థానిక రైతులతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్నేహపూర్వకంగా చర్చించి వారి సహకారం తీసుకోవాలని తెలిపారు. అవసరమైన భూమిని త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ కోసం అవసరమైన భూమిని రైతుల నుంచి తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని, సంబంధిత రైతులకు ఒక సీజన్ కౌలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఇప్పటికే ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయినందున స్థానిక రైతులతో సఖ్యతగా చర్చించి, ప్రజాప్రతినిధుల సహకారంతో భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూమికి సంబంధించిన చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరిలో అవసరమైన నీటి లభ్యతకు సంబంధించి డీ-సిల్టింగ్ తదితర పనులను కూడా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణ పనులకు అవసరమైన చర్యలను ముందుగానే పూర్తి చేసి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన డిజైన్ మార్పులకు సంబంధించిన ఆమోదాల కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమతులను త్వరగా పొందాలని ఆదేశించారు. ఓదెల ఆలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మంథని పట్టణంలోని ఇతర అంతర్గత రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ పనులను వచ్చే సంవత్సరం చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఘాట్ల నిర్మాణం పూర్తయిన అనంతరం జనవరి చివరిలేదా ఫిబ్రవరి నుంచి ఘాట్ల సుందరీకరణ పనులను ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తాగునీరు, మున్సిపల్ పారిశుధ్య పనులకు మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించేలా అవసరమైన పనులను ప్రతిపాదించి, త్వరగా చేపట్టాలని సూచించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, ప్రజాప్రతినిధుల సహకారంతో పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఏ.డి.సుప్రియ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎస్.హెచ్.యం. యూనియన్ జిల్లా శాఖ ఘన సన్మానం

-అవార్డు ప్రదానం చేసిన జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము



జగిత్యాల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు ఉత్తమ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం (పి.ఎస్.హెచ్.యం. యూనియన్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని ఈషా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము చేతుల మీదుగా అవార్డులు నూనావత్ రాజుకు మెమొంటో ప్రశంసా పత్రం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చరవాణి ద్వారా ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసి నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. కోరుట్ల మండలంలోని ఎస్.ఆర్.ఎస్.పి. క్యాంప్ గడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు పాఠశాలలో 365 మంది విద్యార్థుల సంఖ్యను కొనసాగించడంలో పాఠశాల అభివృద్ధిలో నాణ్యమైన విద్యను అందించడంలో విశేష కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.హెచ్.యం. యూనియన్ జిల్లా అధ్యక్షులు అచ్చ విజయ భాస్కర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మల్లాపూర్, మెట్పల్లి మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, కనకతర, సంధి శ్రీనివాస్ రెడ్డి, సతీష్, గౌరవ అధ్యక్షులు జంగా గంగాధర్, ఇషా పాఠశాల అధినేత కంది కైలాసం, అనిత, వాణి, కస్తూరి భాగ్యలక్ష్మి, శంకర్ బాబు,శివ ప్రసాద్, సుధాకర్, రమేష్, కాళిదాస్, డి ప్రమీల, ప్రమీల తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్

-తాతా మధుసూదన్ దిష్టిబొమ్మ దహనం





నంగునూరు, సెప్టెంబర్ 8(తెలంగాణ పత్రిక):

అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాంపూర్ ఎక్స్‌రోడ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజాప్రతినిధులు రాజ్యాంగ పదవులకు గౌరవం ఇవ్వాలని సూచించారు. అసెంబ్లీ వంటి ప్రజాస్వామ్య వేదికకు సంబంధించిన అంశాల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని అన్నారు. హుందాగా వ్యవహరించాలని కోరారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోల్ రాజ్ బహదూర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రంగు అశోక్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, తిప్పని రాజేశ్వర్, జీవన్ నాయక్, ప్రభాకర్, చేర్యాల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాటం కనకయ్య, వల్లద్రి రవీందర్ రెడ్డి, పదిరే శ్యామ్ రెడ్డి, పిల్లి మహేష్, బద్రె సంతోష్ రెడ్డి, బోజు రాములు, గడ్డం కరుణాకర్ రెడ్డి, నాయిని సంపత్ రెడ్డి, మాదే మహేష్, జిన్నా సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోరండ్లలో సర్పంచ్ నక్క హరీష్ అధ్యక్షతనలో జనరల్ బాడి మీటింగ్

-పలు నూతన అభివృద్ధి పనులకు తీర్మాణాలు



జగిత్యాల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ పోరండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్క హరీష్ అధ్యక్షతనలో పాలకవర్గం జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ నూతన అభివృద్ధి పనులపై చర్చించి కీలక తీర్మానాలు చేశారు. కొత్త సీసీ రోడ్ల మంజూరుకు గ్రామంలో అవసరమైన చోట్ల కొత్త సీసీ రోడ్లను మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ నక్క హరీష్ ఆధ్వర్యంలో తీర్మానాలు చేసి ఉన్నతాధికారులకు పంపారు. కొత్త పైప్ లైన్ త్రాగునీటి సమస్య కొత్త పాత పైపులకు మరమ్మత్తులు చేయాలని తీర్మానించారు. వినాయక చవితి సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ గ్రామ ఉత్సవ కమిటీలు సామరస్యంగా వేడుకలు జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ సూచించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లోని యంత్రాల అపహరణ




మందమర్రి మండల్ (రామకృష్ణాపూర్): తెలంగాణ పత్రిక

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి ఆర్కే వన్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో యంత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. డంపింగ్ యార్డులో యంత్రాలు కనిపించకపోవడాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అపహరణకు గురైన యంత్రాల విలువ సుమారు లక్షయాభై వేల రూపాయలు ఉండగా మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డంపింగ్ యార్డులోకి ఎవరు ప్రవేశించారు యంత్రాలను ఎప్పుడు ఎలా తరలించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# బీరుపూర్ శ్రీ లక్ష్మినర్సింహా స్వామి దేవస్థానం ఈఓ గా కిరణ్ నియామకం



బీరుపూర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీరుపూర్ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారిగా కిరణ్ నియామకం అయ్యారు. దేవాదాయ శాఖ మీషనర్ ఉత్తర్వుల ప్రకారం మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈఓగా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించడంతో ఆలయ చైర్మన్ చీర్నెని శ్రీనివాస్ పాలకవర్గం సభ్యులు అర్చకులు సంతోష మధు చిన్న సంతోష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ మహిళ కమిషన్ సభ్యురాలికి సన్మానం



ముధోల్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, సంపత్ కుమార్ లు మంగళవారం మండలంలోని బోరిగాం గ్రామానికి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ కాంబ్లే,రజక రాష్ట్ర నాయకులు సంకేట పోశెట్టి లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానన్నారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చట్ట పరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గైని భోజన్న,రాజు, శ్రీనివాస్, కవిత ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ముందస్తుగా బీఆర్ఎస్ నాయకుల అరెస్టు




ముధోల్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు జాదవ్ రాజ్ కుమార్,గంగాధర్ లను మంగళవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేసి ముధోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను పోలీసులు అసెంబ్లీకి ప్రవేశించకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా అని అన్నారు. అక్రమ అరెస్టులు చేసిన పోరాటాలు ఆగవని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి పై ఆరోపణలు సరికావు

-కాంగ్రెస్ పార్టీ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 08



తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జుట్టు తిరుపతి ముదిరాజ్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు యడ్మ సత్యం చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. నిరుపేదల ఇళ్ల విషయంలో సత్యం అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో గతంలో మంజూరైన ఇళ్లు అసంపూర్తిగా ఉండటంతో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోలేకపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీని కొత్త, పాత కాంగ్రెస్ అంటూ బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని జుట్టు తిరుపతి ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## కల్వకుర్తి గడ్డపై మళ్లీ కాంగ్రెస్ జెండానే

-గాంధీ భవన్ మేకల కురుమయ్య..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 08



వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి గడ్డపై మళ్లీ ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే అని కాంగ్రెస్ పార్టీ యువనా యకుడు మేకల కురుమ య్య ధీమా వ్యక్తం చేశా రు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డిపై అనవసర విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్ నిర్వహించిన ర్యాలీలో నాయకులు అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని కురుమయ్య విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్ నేతల కల్లబొల్లి మాటలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఉప్పల వెంకటేష్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ నుంచి టికెట్ తీసుకుని ఎన్నికల్లో సవాల్ చేయాలని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన హామీలైన దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల హామీలను ఎంతవరకు అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో జాప్యంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని, గుడిసెల్లో నివసించే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని మేకల కురుమయ్య అన్నారు.

## పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







-ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి

-అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

-రీ సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలి

-రైతుల సమక్షంలో భూ హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా నమోదు చేయాలి

-నూతన తహసీల్దార్ కార్యాలయం నుంచి రెండు రోజుల్లోగా పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభించాలి

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్, భూముల రీ సర్వే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.మంగళవారం పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను, గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. వివరాల నమోదు లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల అందజేత, విచారణ, ఆధారాల నమోదు తదితర ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యంగా పనిచేయాలన్నారు.అనంతరం గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిపై వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా పరిజ్ఞానంతో పాటు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లు, ఇతర సామగ్రి తరలింపు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని రికార్డులను మరో రెండు రోజుల్లోగా నూతన కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు. నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం నుంచి పూర్తిస్థాయి పరిపాలనా కార్యకలాపాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తదుపరి అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు.రీ సర్వే చేపట్టే ముందు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, రైతుల సమక్షంలోనే భూముల సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి భూమి హద్దులను, కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున భూముల హద్దులు, కోఆర్డినేట్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్, రీ సర్వే ప్రక్రియలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిర్ణీత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏడి సర్వేయర్ సోమేశ్వర్,పాలకుర్తి తహసిల్దార్ సునీత, అంతర్గాం తహసిల్దార్ ప్రసాద్ ,సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేక పార్టీ బీ ఆర్ ఎస్

-అసెంబ్లీ స్పీకర్ తల్లిని అవమానించిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలి...

-కెసిఆర్ సూచన మేరకే వీధి రౌడీల ప్రవర్తించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు..

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )



దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లిని సభ్య సమాజం తలదించుకునేలా అవమానపరిచిన ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ రెడ్డి ల పై తగిన చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్ లోని అసెంబ్లీ సమావేశంలో మంగళవారం జరిగిన చర్చలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు పథకం ప్రకారం బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచన మేరకు నానా హంగామా, యాగి చేసి కేటీఆర్, హరీష్ రావు లతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు వీధి రౌడీల లాగా ప్రవర్తించారన్నారు. టిఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ పుట్టుక తోనే దళిత వ్యతిరేకత ఉందన్నారు. ఎంతో సౌమ్యులు, హుందాగా ప్రవర్తించే స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లి పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన తాత మధు, నవీన్ రెడ్డిల వ్యవహారంపై ఈరోజు జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో క్షమాపణలు చెపుతారని భావించామని, కానీ వారిని హరీష్ రావు, కేటీఆర్ లు వెనుకేసుకోరావడం చూస్తే పార్టీ మద్దతుతోనే ఈ వాక్యాలు చేశారని అర్థమవుతుందన్నారు. దళితుల పట్ల వారి దురహంకార వైఖరిని మరోసారి చాటుకున్నారని విజయ రమణారావు మండిపడ్డారు. ఆది నుండి కెసిఆర్ దళిత వ్యతిరేకిగా ముద్ర పడ్డారని చెప్పారు. వర్గీకరణ ఉద్యమం కోసం పాటుపడిన దళితనేత మందకృష్ణ మాదిగ ను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి చివరికి జైలు పాలు చేశారని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి రాజయ్యను అకారణంగా తొలగించారని గుర్తు చేశారు. దళితులను సీఎం చేస్తానని, మాట నెరవేర్చకుంటే తల నరుక్కుంటానని చెప్పి మరీ మోసం చేశారని అన్నారు. ఒక్కో దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి అన్యాయం చేశారన్నారు. ఓ సమావేశంలో నాటి దళిత మంత్రి కొప్పుల ఈశ్వర్ ను తన పక్కన కూర్చుంటే చేయి పట్టి అసహ్యించుకుంటూ కెసిఆర్ దూరంగా నెట్టివేసిన సంఘటన అప్పట్లో బడుగు, బలహీన వర్గాలను, దళితులను, ప్రజలందరినీ ఎంతో బాధించిందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్మెంట్ అయిన తర్వాత వారిని ఏదో ఒక పదవిలో నియమించి గౌరవించారని, కానీ నాడు కెసిఆర్ ప్రభుత్వం అందరికీ అవకాశం ఇచ్చి దళితుడు అయినందునే సతీష్ చంద్ర అనే ఐఏఎస్ అధికారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయితే ఏ పదవిలోనూ నియమించలేదని విజయ రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్, సంతోష్ రావ్ లు నేరెళ్లలో ఇసుక మాఫియాతో కుమ్మక్కై ప్రజాధనాన్ని దిగమింగుతుంటే అడ్డుకున్న దళితులను థర్డ్ డిగ్రీతో హింసించిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సందర్భాల్లో దళిత వ్యతిరేక వైఖరిని కేసీఆర్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు చాటుకున్నారని తెలిపారు. స్పీకర్ పట్ల తాత మధు, నవీన్ రెడ్డిల అనుచితంగా ప్రవర్తించిన సంఘటన అసెంబ్లీ చరిత్రలో బ్లాక్ డే గా నిలిచిపోతుందన్నారు

## సెప్టెంబర్ 11న జాబ్ మేళా నిర్వహణ

-జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్-08 ( తెలంగాణ పత్రిక )

జిల్లా ఉపాధి కార్యాలయం , టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 11వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయంలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఎల్ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు. ఎల్.ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌లో అసెంబ్లీ ఆపరేటర్లు, ఐసీఐసీఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్లు, అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్ల పోస్టులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీ.ఫార్మ్, ఎం.ఫార్మ్ ఇతర సంబంధిత విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.18,000 నుంచి రూ.25,000 వరకు వేతనం లభిస్తుందని, ఉద్యోగ నియామక ప్రదేశాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉంటాయని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్ రెండు కాపీలు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువపత్రం ఉన్నట్లయితే దానితో జాబ్ మేళాకు హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9182117078, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

**-డిజిటల్ సాంకేతికతను సద్వినియోగం చేసుకొని డేటా నమోదులో వేగం, ఖచ్చితత్వం పెంచాలి**

**-ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలును పకడ్బందీగా పర్యవేక్షించాలి**

**-యూపీహెచ్‌సీ ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 08 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.జిల్లాలోని యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మంగళవారం సమగ్రత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ ఆన్‌లైన్ కార్యక్రమాలు, సేవల వివరాలు, గర్భిణీల నమోదు, టీకాల వివరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలును వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు సేకరించే ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదులో వేగంతో పాటు ఖచ్చితత్వానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ సంక్షేమం, ప్రజారోగ్య కార్యక్రమాలు తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదయ్యే డేటా ఆధారంగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించే అవకాశం ఉన్నందున ప్రతి వివరాన్ని బాధ్యతగా నమోదు చేయాలని తెలిపారు. ఏఎన్ఎంలకు అందించిన ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు, ఆరోగ్య కార్యక్రమాల అమలు, పర్యవేక్షణలో మరింత పారదర్శకత, ఖచ్చితత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై. పవిత్ర, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యూపీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు, పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయం ముట్టడి భయంతో అక్రమ అరెస్ట్

**-కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్ట్ చేయాలి**

**- దేవులపల్లి యాదగిరి**

నంగునూరు, సెప్టెంబరు, 8(తెలంగాణ పత్రిక):

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తాననే భయంతో తనను అక్రమంగా అరెస్ట్ చేయించారని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు మండల ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. మంగళవారం నంగునూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో రాజగోపాల పేట ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సిద్దిపేటలో తనను ముందస్తుగా అరెస్ట్ చేశారని తెలిపారు. అనంతరం ఏసీపీ కార్యాలయానికి తరలించారని పేర్కొన్నారు. తనను అరెస్ట్ చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు సిద్దిపేట సీపీకి ఫిర్యాదు చేశారని యాదగిరి ఆరోపించారు. తనను అరెస్ట్ చేయించేందుకు రాజకీయ ఒత్తిళ్లు తెచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో అల్లర్లకు కారణమయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, హరీశ్‌రావు తదితర బీఆర్ఎస్ నేతలపై చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనపై మాత్రం అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే ఆ పార్టీ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని




విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా సమయాన్ని వృథా చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ స్పీకర్‌ను పరుష పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వారిని పదవుల నుంచి తొలగించడంతో పాటు భవిష్యత్‌లో పోటీకి అనర్హులుగా ప్రకటించాలని దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు.

# ప్రైవేటీకరణను అడ్డుకున్న విద్యుత్ అమరుల పోరాటాలు

**-మంచిర్యాలలో సత్తెనపల్లి రామకృష్ణ 26వ వర్ధంతి సభ**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)

ఉమ్మడి రాష్ట్రంలో 26 యేళ్ల క్రితం వామపక్షాల ఆధ్వర్యంలో సాగిన విద్యుత్తు పోరాటాల కారణంగానే ప్రైవేటీకరణ ప్రమాదం నుండి విద్యుత్తు రంగం రక్షించబడిందని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో మంగళవారం రోజున మంచిర్యాలలో బషీర్ బాగు కాల్పుల్లో మరణించిన అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ 26వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాడు ప్రపంచ బ్యాంకు తాబేదారుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు విద్యుత్తు చార్జీలను ఏకపక్షంగా పెంచడంతోపాటు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి కార్పొరేట్లకు అప్పగించాలని



కుట్రలు పన్నాడని వారు పేర్కొన్నారు. ప్రజల కోసం ఉద్యమించిన వామపక్షాలు నాడు ముగ్గురు యువ కార్యకర్తలను త్యాగం చేసాయని వారు తెలిపారు. పోలీసుల దమనకాండను ఉపయోగించి ఉద్యమాన్ని అణిచివేయాలని నాటి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నించిన కారణంగా హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రాంతంలో ఆగస్టు28, 2000 రోజున పోలీసు కాల్పులు జరిగాయని వారు పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలు సంఘటనా స్థలంలో మరణించగా..కాల్పుల్లో గాయపడిన రామకృష్ణ సెప్టెంబర్ 8న ఆసుపత్రిలో చనిపోయాడని తెలిపారు. బషీర్బాగ్ పోరాట అమరవీరులను రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు నేటికీ గుర్తుంచుకుంటారని వారు తెలిపారు. నేటి పాలకులు సైతం నిస్సిగ్గుగా ప్రైవేటీకరణ విధానాలనే కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. రామకృష్ణ అందించిన పోరాట స్ఫూర్తితో నేటి కాలపు ఉద్యమాలు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సిఐటియు జిల్లా కార్యదర్శి గొమాస ప్రకాష్, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మోతే రామదాసు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎల్ఈడి స్క్రీన్ బోర్డు వితరణ  చేసిన చిట్ల

ఓదెల సెప్టెంబర్ 08 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎల్ఈడి స్క్రీన్ బోర్డును బహుకరించిన జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా ఎల్ఈడి స్క్రీన్ బోర్డ్ అందించడం చాలా సంతోషంగా ఉందని పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ముదిరాజ్ కుల బాంధవులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు ఈ సందర్భంగా ముదిరాజు అధ్యక్షులు పాలకవర్గం చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదములు



అందించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయానికి పెద్ద మనసుతో ఎల్ఈడి స్క్రీన్ బోర్డు అందించినందుకు శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా ముదిరాజ్ సంఘం తరపున ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా మాకు ఎల్ఈడిని బహుకరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనుకుంట్ల సాయిలు ముదిరాజ్ తోపాటు కుమార్ ముదిరాజ్ స్వామి ముదిరాజ్ పోషాలు ముదిరాజ్ రాజ్ కుమార్ ముదిరాజ్ సతీష్ ముదిరాజ్. చిన్న పోషాలు ముదిరాజ్ పెద్ద స్వామి ముదిరాజ్. చిలుక దస్తగిరి ముదిరాజ్ . రామస్వామి ముదిరాజ్ తో పాటు  కుల బాంధవులు పాల్గొన్నారు

# స్కూల్ వ్యాన్ కాదు వందే భారత్ ట్రైన్

**-రోడ్లపై మితిమీరుతున్న వేగం**




మందమరి మండల్ (రామకృష్ణాపూర్): తెలంగాణ పత్రిక

అది స్కూల్ వ్యాన్ కాదు వందే భారత్ ట్రైన్ లా వెళ్తున్నాయి అంటూ చూస్తున్న వాహనదారులు నివ్వరబోతున్నారు. స్కూల్ బస్సులో అభం శుభం తెలియని పిల్లలు ప్రయాణిస్తారు. మంచిర్యాల పట్టణం నుండి వివిధ చుట్టుప్రక్కల గ్రామాల నుండి అనునిత్యం కొన్ని వందల స్కూల్ బస్సులు అనునిత్యం ఉదయం సాయంత్రం వేళలో ప్రయాణిస్తుంటాయి. అయితే కొంతమంది వాహన చోదకులు అధిక వేగంతో వెళ్తూ తోటి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో పెరుగుతూ ఉన్నాయి. సమయానికి పాఠశాలకు చేరుకోవాలనే ఆత్రుత లేదా త్వరగా పనిని ముగించుకొని వెళ్లాలని ఉద్దేశం అలాగే ఒకే స్కూల్ బస్సు రెండు సార్లు విద్యార్థులను తీసుకురావాలని పని హడావుడిలో వేగాన్ని పెంచుతున్నారా అనే అనుమానాలు ప్రయాణికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. అది స్కూల్ వ్యాన్ కాదు వందే భారత్ ట్రైన్ అంటూ హాస్యాస్పదంగా మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది. పరిమితికి మించి విద్యార్థులను వాహనాలలో తీసుకువస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు ట్రాఫిక్ విభాగం రక్షకబటులు ఈ విషయంపై పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడిందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## మతిస్థిమితం లేని బాలికను తల్లితండ్రులకు అప్పగింత

**-జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి**



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 08 సెప్టెంబర్

మతిస్థిమితం లేని బాలికను తల్లితండ్రుల ఆచూకీ తెలుసుకొని అప్పగించిన జిల్లా సంక్షేమ శాఖ సామాజిక ప్రక్రియ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ నల్లగొండా జిల్లా, మునుగోడు మండలానికి చెందిన దంపతులకు చెందిన మతి స్తిమితం లేని అమ్మాయి గత 11 సంవత్సరాల క్రితం ఇంటి నుండి తప్పిపోయి మెదక్ జిల్లా బేతాని సంరక్షణ ఆశ్రమంలో గత 11 సంవత్సరాలుగా ఆశ్రయం పొందుతుందని వివరించారు.అమ్మాయికి ఆధార కార్డు లేకపోవడం తో అమ్మాయికి ఆధార కార్డు చేపించే ప్రయత్నంలో చాలా సార్లు రిజెక్టు కావడం జరిగినది.  అమ్మాయిని మాదాపూర్ లోని ఆధార సెంటర్ లో నమోదు చేయగా ఆధార నెంబర్ రావడంతో దాని ఆధారంగా తల్లితండ్రుల ఆచూకి కనిపెట్టి  వారిని పిలిపించి అమ్మాయిని తమ తల్లితండ్రులకు అప్పగించడం జరిగినది ఇట్టి విషయం పై తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, నాగరాజు, శ్రీనివాస్, సరిత మంజుల మరియు బేతాని ఆశ్రమ సోషల్ వర్కర్ వీరబాబు గారు పాల్గొనడం జరిగినది.

## పకడ్బందీగా సర్ వివరాల నమోదు



తానూర్:08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎల్వి గ్రామంలో సర్ పై మంగళవారం సర్పంచ్ ఈర్వంత్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సభలో తాసిల్దార్ మహేందర్ నాథ్, ఎంపీడీవో శ్రీధర్, పాల్గొన్నారు నోటీసులు ఓటర్ల వివరాలు తొలగించిన ఓట్లపై చర్చించారు. తాసిల్దార్ మాట్లాడుతూ సర్ లో నోటీసులు వచ్చినవారు తగిన ఆధారాలు చూపించాలని వివరించారు జాబితాలో పేర్లు తప్పుగా నమోదైన వారు సరిచూసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేశారు. సరైన ఆధారాలు ఉన్న వారి వివరాలను ఎప్పటికప్పుడు పకడ్బందీగా యాప్ ద్వారా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివలింగం, అధికారులు, బీ ఎల్ ఓ లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చిన్నారెడ్డి, కృష్ణ, గణేష్, సాహెబ్ రావ్, రామ్ నాథ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సతీష్ మాతృమూర్తికి జనసేన నేతల నివాళి





పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు గట్ల సతీష్ మాతృమూర్తి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనసేన పార్టీ నాయకురాలు డాక్టర్ పద్మజాదేవి గట్ల శ్రీకళ స్థానిక పార్టీ నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. గట్ల సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ జనసేన నాయకులు కుంభం మహేష్‌కుమార్ గౌడ్, జక్కుల శంకర్ ప్రసాద్, చింతల మధు, దేవరకొండ భరత్, బుదారపు వెంకటేశ్వర్లు, సిరిపాటి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా అందుకున్న హలవత్ మోహన్ నాయక్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8

చిన్నశంకరంపేట ఉస్మానియాయూనివర్సిటీ 85వ కన్వికేషన్స్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్ల , చీఫ్ గెస్ట్ ఐతీ క్రిష్ణ యం ఇల్ల ఫౌండర్ అండ్ చైర్మన్ భారత్ బయోటెక్ ఓయూ వైస్ ఛాన్సలర్ ఎం. కుమార్ చేతుల మీదుగా చిన్న శంకరంపేట మండలం కామారం తండాకు చెందిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్ పీహెచ్డీ పట్టా అందుకున్నారు. మారుమూల తండా నుంచి గిరిజన బిడ్డగా మోహన్ నాయక్ వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ హిందీ డిపార్ట్మెంట్ నుంచి ప్రొఫెసర్ షీలా మిశ్రా పర్యవేక్షణలోసమకాలీన్ హిందీ నాటకోమె బౌద్ధ దర్శన్ టాపిక్ లో డాక్టరేట్ (గ్రాష్ట్ర.ఐ) పట్టా సాధించారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు మోహన్ నాయకును అభినందించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

-గంభీరావుపేట ఎస్సై సిహెచ్ శ్రీకాంత్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8



ప్రస్తుతం అమలులో ఉన్న పోలీస్ యాక్ట్ దృష్టిలో ఉంచుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా శాంతి భద్రతల ను పరిరక్షించే ఉద్దేశంతో మండల ప్రజలకు ఎస్సై శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేస్తూ వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే సమాచారాన్ని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాత వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అనవసరమైన అపోహలు, ఆందోళనలు ఏర్పడే అవకాశం ఉన్నది ఏదైనా వార్త లేదా సమాచారం షేర్ చేసే ముందు దాని నిజానిజాలను పరిశీలించాలి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం పంచుకోవాలి తప్పుడు సమాచారం, నిరాధార ఆరోపణలు లేదా ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసి శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, వాస్తవ సమాచారాన్ని మాత్రమే ప్రచారం చేయాలని మండల ప్రజలకు సూచించారు.

## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మెడిసిటి కాలేజీ

సెప్టెంబర్ 8 మేడ్చల్ తెలంగాణ పత్రిక.

ఘన్‌పూర్, మేడ్చల్: ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘన్‌పూర్‌లోని మెడిసిటి కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడంతో పాటు, ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథి డా. సి. మల్లికార్జున రెడ్డి, అకడమిక్ డైరెక్టర్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమంలో డా. మహమ్మద్ రఫి, ప్రిన్సిపల్, మెడిసిటి కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ, డా. రమేష్ రెడ్డి, డైరెక్టర్ రీసెర్చ్, షేర్ ఇండియా, డా. రామ్ కళ్యాణ్, హెడ్, ఆర్థోపెడిక్ విభాగం, మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ప్రొఫెసర్ ఎస్. హైమావతి, ప్రిన్సిపల్, మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. రమేష్ రెడ్డి మాటాడుతూ ఆధునిక వైద్య రంగంలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వివిధ వ్యాధులకు వైద్య చికిత్స అందించిన అనంతరం రోగులు తిరిగి శారీరకంగా సాధారణ స్థితికి చేరుకోవడంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డా. మహమ్మద్ రఫి మాట్లాడుతూ ప్రపంచ



ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం వివిధ అంశాలపై అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా అంటువ్యాధులు కాని వ్యాధుల చికిత్సలో ఫిజియోథెరపీ పోషిస్తున్న కీలక పాత్రపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. 2026 ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భ ంగా గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలో ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్య అతిథి డా. సి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఫిజియోథెరపీ చికిత్సా విధానం ఎంతో ప్రాచీనమైనదైనా, ప్రస్తుతం ఆధునిక శాస్త్రీయ విధానాలతో అభివృద్ధి చెందిందన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే, వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలను



ప్రారంభ దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యంలో వచ్చే మార్పులు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ఫిజియోథెరపీపై ప్రసంగాలు చేశారు. విద్యార్థులు ప్రత్యేక స్కిట్లను ప్రదర్శిస్తూ ఫిజియోథెరపిస్టులు అందించే వివిధ చికిత్సా విధానాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది, ఫిజియోథెరపీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

-శాసనసభ స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాలు, కాంగ్రెస్ నాయకుల భారీ నిరసన ర్యాలీ

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 8:(తెలంగాణ పత్రిక):-

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవప్రదమైన స్థానాల్లో ఒకటైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతిలో భారత రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకత్వంలోని అహంకార ధోరణికి నిరసనగా కేటీఆర్, హరీష్ రావు, తాతా మధుసూదన్‌ల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ పాత్ర అత్యంత ప్రధానమైనది కానీ తెలంగాణలో మాత్రం ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. ప్రజల కోసం మాట్లాడలిసింది పోయి తమ స్వార్థ రాజకీయాల కోసం అసెంబ్లీ వేదికగా చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సభకు వచ్చి ప్రజాస్వామ్య సమస్యలపై మాట్లాడడానికి బదులు సభ బయట అరాచకం చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాడు, ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ కి పిలిచి



అసెంబ్లీలో అల్లరి చేయమని చెప్పి పంపించాడు. అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రజా సమస్యలపై ఆరోగ్యకరమైన చర్చలో పాల్గొంటే మేము తప్పకుండా ఆహ్వానిస్తాం. ప్రభుత్వం కూడా సమాధానం ఇస్తుంది కానీ ముందస్తు వ్యూహంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలపై పిచ్చి రాతలు రాసుకొని వచ్చి అల్లరి సృష్టించే ప్రయత్నం చేశారు. నల్ల చుక్కాలపై ఇష్టానుసారంగా రాతలు రాసుకొని సభలోకి వస్తే అసెంబ్లీ గౌరవం పోతుందని దీనిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి ఇదంతా తెలిసి కూడా ఉద్దేశపూర్వకంగా నల్ల చొక్కాలతో అసెంబ్లీకి వస్తామని భద్రతా సిబ్బంది నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భద్రతా సిబ్బందిపై దౌర్జన్యం చేశారు అనేకమంది పోలీసులపై దాడి చేశారు. కేటీఆర్ కౌశిక్ రెడ్డి నేరుగా పోలీసులపై చేయి చేసుకున్నట్టు మీడియాలో స్పష్టంగా కనిపిస్తుంది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, స్పీకర్ పై అత్యంత అనుచిత భాషను ఉపయోగించి దూషించారు. సభాపతిగా స్పీకర్ కి ప్రతి సభ్యులు గౌరవం ఇవ్వాల్సిందే స్పీకర్ చైర్మన్ గౌరవించకపోతే మొత్తం సభను అవమానించినట్టే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఉపయోగించిన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది ఇలాంటి భాషను వాడిని ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే. ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఎమ్మెల్సీ తాత మధు తీరుపై స్పందించాలి మీరు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే.



గతంలో కూడా బిఆర్ఎస్ సభ్యులు పలుసార్లు స్పీకర్ పట్ల ఇలాంటి అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారు. అయినా స్పీకర్ పెద్ద మనసుతో క్షమించారు కానీ ఈసారి మాత్రం తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళిత వ్యతిరేక పార్టీని గతంలో డిప్యూటీ సీఎం పదవి నుంచి రాజయ్య అకారణంగా కేసీఆర్ తొలగించి అవమానించారు. ఆయనను ఎందుకు పదవి నుంచి తొలగించారో ఇప్పటి వరకు సమాధానం చెప్పలేదు. గత షెషన్ లో బిఆర్ఎస్ సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అత్యంత పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశారు. కడియం వైపు చూస్తూ చంపేస్తానని సైగలతో బెదిరించారు. ఇప్పటికే ఆయన తీరుపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుగుతుంది. ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తాత మధు గౌరవ స్పీకర్ ని ఉద్దేశించి అత్యంత నీచంగా మాట్లాడారు దళిత వ్యతిరేక డిఎన్ఏ బిఆర్ఎస్ పార్టీలో ఉంది. ఇలాంటి వాళ్లను ఎంత మాత్రం ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సభా గౌరవానికి భంగం వాటిల్లనివ్వమని సంకేతాలు ఫలంగా పంపినట్టు అవుతుందని ఈ సందర్భంగా స్పీకర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

-మండల స్థాయిలో చదవడం, రాయడం, వ్యాసరచన పోటీలు

పాపన్నపేట, సెప్టెంబర్ 08:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాపన్నపేట మండల కేంద్రంలో మండల స్థాయి చదవడం, రాయడం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా, మండల పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షుడు మహేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ యాసకు ప్రత్యేకమైన గొప్పతనం ఉందని అన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతిని ప్రతి ఒక్కరు కాపాడుకో వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో భాష పై ఆసక్తిని పెంచడంతో పాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొ ందిస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతా యని అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన చదవడం పోటీల్లో సహస్ర (పొడిచన్ పల్లి), శ్రీవగూడెం(గాజులగూడెం), అక్షిత(ఎల్లాపూర్), శ్రీహిత(కొంపల్లి), ఆరిద్య (కుర్తివాడ) ప్రతిభ కనబరిచారు. రాయడం పోటీల్లో భావన(పొడిచన్‌పల్లి), నిశాంత్ (దౌలాపూర్), వైష్ణవి (ఆరేపల్లి), మణి వర్షిత్ (ఎల్లాపూర్), కె. శ్రావ్య (శానాయపల్లి) పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వ్యాసరచన పోటీల్లో నేహా (యూసుఫ్ పేట), వైష్ణవి (పాపన్నపేట), సహస్ర (అన్నారం) విజేతలుగా నిలిచారు. కళాశాల విభాగంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో అలేఖ్య ప్రథమ స్థానం, వైష్ణవి ద్వితీయ స్థానం, శిరీష తృతీయ స్థానం సాధించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన



విజేతలకు నిర్వాహకులు మేమెంటోలు, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంజీరా విద్య కళావేదిక ప్రతినిధులు నవీన్ కుమార్, సురేష్, శివ, కుర్తివాడ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు నాగరాజు, బాలరాజు, పంతుల రాజు, భూషణం, రాజశేఖర్, ఎల్లం, రమేష్, సురేష్, సాయి సిరి, విశ్వనాథ్, యాదయ్య, అనిల్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బోప్పారం వెల్మల్ గ్రామంలో విద్యుత్ సరఫరా లో పదే పదే అంతరాయం

**-33/11 కె.వి పరిధి గ్రామంలోని రైతులు కన్నెర్ర.**
**-నిర్వహణ లోపంతో సబ్ స్టేషన్ ముట్టడి చేసిన రైతులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)

సోన్ మండలం బోప్పారం వెల్మల్ గ్రామంలో అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాను చేయడంలో విద్యుత్ శాఖ విఫలమవుతోంది. ముఖ్యంగా త్రీఫేస్ కరెంటు లోపం చాలా తీవ్రంగా ఉంది రైతులు చాలా నష్టపోతున్నారు, ముఖ్యంగా మొక్కజొన్న పంటలు వేసిన పవర్ లేకపోవడం వల్ల నీరు ఆదించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వ్యవసాయ పనులు ఆగిపోయాయి, పంటలకు నిరంధించలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు, అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, మోటర్లు కాలిపోతున్నాయి, లేకపోవడం నిర్వహణ లోపం వల్లే పదే పదే వస్తున్న అంతరాయాలు విద్యుత్ నిరంతరం నాజ్యమైన విద్యుత్ సరఫరా అందించాలంటే విద్యుత్ నెట్ వర్క్ లో నిర్వహణ, మరమ్మత్తులే అత్యంత కీలకం.





వినియోగదారులను చీకటి ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఇప్పటికే వినియోగంలో ఉన్న విద్యుత్ నెట్ వర్క్ ల పనులు చేసేందుకు కాంట్రాక్టర్లను ఎంపిక చేసిన ఉన్నతాధికారులు.. వారు చేస్తున్న పనులపై సరిగా దృష్టి సారించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. డిపార్ట్మెంటుకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్లు మొక్కుబడిగా చేయడం వల్లే తరచూ సరఫరాలో అంతరాయాలకు కారణమవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఈరోజు కూడా ఇలాంటి సమస్యలు కరెంటు అంతరాయం నిరంతరం కలుగుతోంది నిత్యం క్షేత్ర స్థాయిలో ఉండి విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా.. కింది స్థాయి అధికారులు మాత్రం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి కారణాలు పదేపదే ఎందుకు వస్తున్నాయో ఒకవైపు వర్షం లేక మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి లభ్యత లేకపోవడం చాలా కష్టంగా ఉందని పేర్కొన్నారు విద్యుత్ అధికారులు తెలిపాలి ఇలా ప్రజలకు చాలా తీవ్రంగా ఇబ్బంది జరుగుతుంది, ప్రతిరోజూ పోవడానికి ఇలా కారణాలు చెప్పాలి విద్యుత్ శాఖ అధికారులు. ఈ సమస్యను పరిష్కరించకపోతే గ్రామస్తులు తీవ్ర ఎత్తున అదోలన చేస్తారని తెలియజేశారు బొప్పారం వెల్మల్ గ్రామ ప్రజలు తీవ్ర గా ఖండిస్తున్నారు.

# జలసిరి పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలి

**-జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్**

ఆత్మకూరు: సెప్టెంబర్ 08, (తెలంగాణ పత్రిక):

మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో వి.బి.జి. రాంజీ పథకం కింద అమలవుతున్న జలసిరి కార్యక్రమం పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జలసిరి కార్యక్రమం అమలు తీరుపై గ్రామపంచాయతీల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో చేపడుతున్న కాంపోండ్, మ్యాజిక్ సోక్‌పిట్లు తదితర పనుల పురోగతిని డీపీఓ గ్రామపంచాయతీల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామపం



చాయతీకి నిర్దేశించిన పనుల లక్ష్యాల ను వారం రోజుల్లోపు పూర్తి చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా రెండు ఫామ్ పాండ్లను పూర్తి చేసేలా తగిన చర్యలు చేపట్టాలని డీపీఓ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. చేపట్టిన పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల మేరకు పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎం. శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రవిబాబు, డీఎల్పీవో రాము, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**-కేసీఆర్ మరణాన్ని కోరుతూ వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు**

నంగునూరు, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మరణాన్ని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై వెంటనే కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బెదురు తిరుపతితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నాయకులు రచ్చ సిద్దు, సుంచు స్వామి, బొల్లు తిరుపతి, అనిల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

కేసీఆర్‌పై ఎమ్మెల్యే చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలు




తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రజల్లో ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వ్యాఖ్యలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యాఖ్యలు వాస్తవమని తేలితే సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధుల వ్యాఖ్యలు, రాజకీయ నాయకులపై వ్యక్తిగత విమర్శల విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు తీసుకునే చర్యలపై ఉత్కంఠ నెలకొంది.

# పల్లె ప్రజలకు కార్పొరేట్ వైద్యం

**-పిట్టల ఎల్లయ్యపల్లెలో మెడికవర్ ఉచిత వైద్య శిబిరం**

ఓదెల సెప్టెంబర్ 08 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల సరిత రవికుమార్ ముదిరాజ్ ప్రారంభించారు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో మంగళవారం పిట్టల ఎల్లయ్యపల్లెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి చేపడుతున్న కార్పొరేట్ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తుల మంచి స్పందన లభించింది. సుమారు 150 మంది శిబిరానికి హాజరై వైద్య సేవలను




పొందారు. గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గ్రామీణ ప్రజల చెంతకే తీసుకురావడం అభినందనీయమన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వైద్య పరీక్షలు, నిపుణుల సూచనలు అందుబాటులోకి రావడం వల్ల అనారోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఈసీజీ, రక్త పరీక్షలు చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందించారు. అవసరమైన మందులను సైతం ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం పొందేలా ప్రజలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, విద్యాసాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై బెదిరింపులు హింసకు ప్రేరేపించే వ్యాఖ్యల పై మాడ్గులపల్లి పోలీసులకు ఫిర్యాదు




మాడ్గులపల్లి// నల్గొండ //సెప్టెంబర్ 8:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి హాని కలిగించే విధంగా ప్రేరేపించే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య మరియు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాడ్గులపల్లి మండలనికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ సమర్పించి, సదరు వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి అందుబాటులో ఉన్న వీడియోలు, ఆడియోలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి, చట్టపరంగా నేరం జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కెసిఆర్ భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, రాయరపు వెంకన్న, రాబట్టు, మారుతి వెంకట్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, ఏడుకొండలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



పాలకుర్తి/రాయపర్తి(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల ఎన్నికైన మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులతో పాటు నూతన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సంఘం సభ్యులను అభినందించారు. సమాజ సేవలో ఆర్యవైశ్య సంఘం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**గ్రామాలకు సేవలు విస్తరిస్తాం**

రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా పుల్లూరు దామోదర్, ఉపాధ్యక్షుడిగా ఉకల్ గ్రామానికి చెందిన తేరాల మధు ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తేరాల మధు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం తరపున అందుబాటులోకి వచ్చే నిధులను మండలంలోని ప్రతి గ్రామంలోని ఆర్యవైశ్య కుటుంబాలకు ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తామని తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు సంఘ నాయకులు, సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నాయి.

# కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యత ప్రమాణాల పరిశీలన




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 08

కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నాణ్యత ప్రమాణాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ కాలేజ్‌కు చెందిన క్వాలిటీ మేనేజర్ నాగు నాయక్ ఆధ్వర్యంలోని బృందం ఆసుపత్రిలోని ఓపీ విభాగం, వార్డులు, ఫార్మసీ, ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించింది. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, మందుల నిల్వ, ల్యాబొరేటరీ సేవలు, ఇన్ఫెక్షన్ కంట్రోల్ తదితర అంశాలను బృందం పరిశీలించి నాణ్యత ప్రమాణాలను సమీక్షించింది. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ యశోద, డాక్టర్ వసంత, డాక్టర్ మాధురి, డాక్టర్ షకీల్, డాక్టర్ రోజారాణి, డాక్టర్ విష్ణు, డాక్టర్ మాధవిలతో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్, ఫార్మసీ, పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది, ఇన్ఫెక్షన్ కంట్రోల్ స్టాఫ్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపిస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. గ్రామశాఖ అధ్యక్షుడు కునబోయిన రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి 1000 రోజులవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మహిళలకు రూ. 2500, రైతు భరోసా, వికలాంగుల పెన్షన్ పెంపు, తులం బంగారం, కేసీఆర్ కిట్ వంటి హామీలన్నీ గాలికి వదిలేశారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సాదుల్, రమేష్, చందన్, ప్రవీణ్, శ్రీనివాస్, భాస్కర్, ప్రశాంత్ రెడ్డి, మహేష్, ప్రభాకర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గంగాధర క్షేత్రంలో అమ్మవారికి విశేష అలంకరణ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మంగళవారం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చనలు నిర్వహించినట్లు పురోహితుడు మూగు నాగరాజు శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో శ్రావణమాసం అంతా ప్రత్యేక పూజలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బి ఆర్ ఎస్ పోరుబాట విజయవంతం







-ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాం

-పెద్దపల్లి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నివర్గాలను మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు స్కూటీ, రైతులకు అనేక హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి తదితర పథకాల విషయంలో ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందనన్నారు. ఆరు గ్యారంటీలు -- 420 హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. వెయ్యి రోజుల పాలనలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, మౌలిక వసతులు వంటి స్థానిక సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళల సమస్యలు, రైతుల సమస్యలు, విద్యార్థులు--యువత సమస్యలు, ఆరు గ్యారంటీల వైఫల్యం, స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య సమస్యలు, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే బి ఆర్ ఎస్ పోరుబాట ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, హామీల అమలు జరిగే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల హామీలను గుర్తు చేసుకోవాలని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలను చేపడతామని మనోహర్ రెడ్డి హెచ్చరించారు. వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బి ఆర్ ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేశాయని, పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగుతుందని, బి ఆర్ ఎస్ ప్రజల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**అంబేద్కర్ విగ్రహానికి వినతి**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనకు 420 హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ఆరు గ్యారెంటీల విస్మరణ పై అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా దాసరి మనవరెడ్డి పత్రం సమర్పించారు.

# రైతు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

- బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి



నంగునూరు, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):

రైతులకు అరకొరగా విద్యుత్ సరఫరా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్‌రెడ్డి ఆరోపించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం నంగునూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతులకు సరిపడా విద్యుత్ అందించడం లేదని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తమ ఘనత అని చెప్పుకునే వారు రైతులకు కాల్వల ద్వారా నీరు అందించడంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలి**

ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ వెలుపల వ్యవహరించిన తీరుపై రజనీకర్‌రెడ్డి విమర్శలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు టీషర్ట్ విప్పి నిరసన వ్యక్తం చేయడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలు ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం సభ్య సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తుందని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు బయటకు వచ్చి ఇలా నిరసన వ్యక్తం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. స్పీకర్‌ను ఇష్టానుసారంగా దూషించడం కూడా సమర్థనీయం కాదన్నారు.

**22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆధ్వర్యంలో 22ఏ సమస్య, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అంశాలు ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోల సతీశ్, మండల కోశాధికారి బూరుగు శ్రీనివాస గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు జీడిపల్లి రజనీకర్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఎన్న రాజయ్య, గంధం పరమేశ్‌రెడ్డి, సల్ల సత్తిరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యే లను అవమానించడం పట్ల బిఆర్ఎస్ నిరసన



-మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 8:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు శాసన మండలి సభ్యులను అవమానించేలా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశమై అసెంబ్లీలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి సాగర్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వెళ్లిన మహిళా ప్రజాప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మహిళలను గౌరవిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, తన చర్యల ద్వారా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల తన వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జరిగిన అవమానంపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్షమాపణ చెప్పాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే వరకు బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి , అన్నభీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎండి ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి మగ్దుం భాష ,చౌగని బిక్షం గౌడ్, ఎండి. మాజిద్, మాలావాత్ రవీందర్ నాయక్, పోకల రాజు, విక్టర్, గుడిసె దుర్గ ప్రసాద్, ప్రసాద్, జీడీర్ జాని, భీమ్లా నాయక్, రాబర్ట్, మారుతి వెంకట్ రెడ్డి, పెండ్యాల పద్మావతి, ధూళిపాల కళావతి, కుర్ర చైతన్య, సహనాజ్ బేగం, రూక్షాన, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, కోదాటి రమ, బాణావత లలితా నాయక్, దీపిక, గుడిశ జానకమ్మ, సందేశ్ రజిని, లావుడి అరుణ, జలపాల సునీత, ఆంగోతు హాతిరాం నాయక్, బారెడ్డి అశోక్ రెడ్డి ,జెరిపోతుల రాములు గౌడ్, ధనావత వెంకటేశ్వర్లు నాయక్, కట్ట మల్లేష్ గౌడ్, సైదా నాయక్, రమేష్ నాయక్, మండల్ సైదాచారి, ఎర్రమళ్ళ దినేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, ఎలుగుబెల్లి నాగరాజు, వినోద్ నాయక్, కొండారపు నాగేశ్వరరావు, దైవ సత్యం, దైద వెంకటేష్, ఎండి.గయాస్, మరి అంజిబాబు, భూక్య రాంబాబు,మాలి రేణుక, బంటు కాత్యాయని, గంటా శ్రావణ్ రెడ్డి ,బెడదూరి శ్రీనివాస్ రెడ్డి, బంటు నాగయ్య, శంకర్ నాయక్, చలికంటి యాదగిరి, కొర్ర చిన్న నాయక్, నూనె మమత మంగ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమావేశం పేరిట. భయపెట్టే ప్రయత్నం ఎస్పి వైకరి'పై ముస్లిం వర్గాల మండిపాటు

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)



గణేశ్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం పేరిట పిలిచిన అధికారులు ముస్లిం మత పెద్దలను, నాయకులను భయపెట్టే ప్రయత్నం చేయడం సరికాదని నాయకులు మండిపడారు. ముఖ్యంగా ఎస్పి జానకిషర్మిల వైఖరి దారుణమన్నారు. శాంతి కమిటీ సమావేశంతా కాకుండా భాజపా సమావేశంగా మార్చారని విమర్శిం చారు. డీజేల సౌండ్ తగ్గించాలని సూచిస్తే మసీదుల నుంచి వచ్చే ధ్వని గురించి పరోక్షంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే సందేశాల ప్రచారం, ముస్లింలను కించపరిచే పనులు జరగకుండా కోరితే దాటవేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరితే నిర్లక్ష్యంగా సమాధానమివ్వడం తమను అవమానించడమేనన్నారు. ఎస్పీ వ్యాఖ్యలకు నిరసనగా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన ముస్లిం వర్గాల, నేతలు సమావేశాన్ని బహిష్కరించారు . బాసర ట్రిపుల్ ఐ టి గతంలో ఓ స్టూడెంట్ పట్ల ద్వేషపూరితంగా మాట్లాడిన ఎస్పీ అక్కడున్నవారిని భయ పెట్టేందుకు ప్రయత్నించిందని గుర్తుచేశారు. ఈటీవల జరిగిన పోలీస్ ఆఫీసర్స్ యూనియన్ ఎన్నికల్లోనూ ముస్లిం వర్గం నుంచి ఎవరూ పోటీచేయకండా పరోక్షంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫలితంగా అసోసియేషన్ వర్గం నుంచి వివరూ సంఘుపదవుల్లో లేదన్నారు. దీర్ఘకాలం ఒకేచోటు పనిచేస్తుండటంతో ఎవరినీ పట్టించుకునే స్థితిలో లేకన్నారు. తాను తలుచుకుంటే తప్ప ఇక్కడ్నుంచి వెళ్లే ప్రసక్తే లేదని, తననెవరూ ట్రాన్స్ఫర్ చేయరనే దీమా వ్యక్తంచేస్తూ పార్టీలను, ప్రజాప్రతినిధులను అధికారులు, సామాన్యులందరినీ భయాందోళనకు గురిచేస్తున్నారని వాపో యారు. సీఎం, డిప్యూటీ సీఎం తనకు బాగా పరిచయమని, ఎమ్మెల్లలు, స్థానిక నేతలెవడూ తనపై ఎన్ని పిర్యాదులు చేసినా పలితముండదని చెప్తూ మొండిగా వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎస్పీపై శాఖాపరమైన చర్యలు చేసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు, జిల్లా ఇన్చార్జి మంత్రికి పిర్యాదు చేయనున్నట్లు స్పష్టంచేశారు.

# శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి







-కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవప్రదమైన స్థానాల్లో ఒకటైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గాంధీ విగ్రహం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ పాత్ర అత్యంత ప్రధానమైనది కానీ తెలంగాణలో మాత్రం ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. ప్రజల కోసం మాట్లాడలిసింది పోయి తమ స్వార్థ రాజకీయాల కోసం అసెంబ్లీ వేదికగా చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సభకు వచ్చి ప్రజాస్వామ్య సమస్యలపై మాట్లాడడానికి బదులు సభ బయట అరాచకం చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాడు, ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ కి పిలిచి అసెంబ్లీలో అల్లరి చేయమని చెప్పి పంపించాడు. అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రజా సమస్యలపై ఆరోగ్యకరమైన చర్చలో పాల్గొంటే ప్రభుత్వం కూడా సమాధానం ఇస్తుంది కానీ ముందస్తు వ్యూహంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలపై పిచ్చి రాతలు రాసుకొని వచ్చి అల్లరి సృష్టించే ప్రయత్నం చేశారు. నల్ల చుక్కాలపై ఇష్టానుసారంగా రాతలు రాసుకొని సభలోకి వస్తే అసెంబ్లీ గౌరవం పోతుందని దీనిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి ఇదంతా తెలిసి కూడా ఉద్దేశపూర్వకంగా నల్ల చొక్కాలతో అసెంబ్లీకి వస్తామని భద్రతా సిబ్బంది నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భద్రతా సిబ్బందిపై దౌర్జన్యం చేసి అనేకమంది పోలీసులపై దాడి చేశారు. కేటీఆర్ కౌశిక్ రెడ్డి నేరుగా పోలీసులపై చేయి చేసుకున్నట్టు మీడియాలో స్పష్టంగా కనిపిస్తుంది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు, స్పీకర్ పై అత్యంత అనుచిత భాషను ఉపయోగించి దూషించారు. సభాపతిగా స్పీకర్ కి ప్రతి సభ్యులు గౌరవం ఇవ్వాల్సిందే స్పీకర్ చైర్మన్ గౌరవించకపోతే మొత్తం సభను అవమానించినట్టే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఉపయోగించిన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది ఇలాంటి భాషను వాడిని ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే. ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఎమ్మెల్సీ తాత మధు తీరుపై స్పందించాలి మీరు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే. గతంలో కూడా బిఆర్ఎస్ సభ్యులు పలుసార్లు స్పీకర్ పట్ల ఇలాంటి అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారు. అయినా స్పీకర్ పెద్ద మనసుతో క్షమించారు కానీ ఈసారి మాత్రం తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే ఇలాంటి వాళ్లను ఎంత మాత్రం ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సభా గౌరవానికి భంగం వాటిల్లనివ్వమని సంకేతాలు బలంగా పంపినట్టు అవుతుంది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎస్ఐఆర్-2026లో సేవలందించిన బీఎల్ఏలకు సన్మానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8:



ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 277వ డివిజన్ మహాదేవపురం అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 278వ డివిజన్ అధ్యక్షుడు దేగల సతీష్‌బాబు, 291వ డివిజన్ అధ్యక్షుడు బట్ట పలకృష్ణ, 293వ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్‌తో పాటు ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జులు, బీఎల్ఏలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, డీసీసీ కమిటీ సభ్యులు కార్యక్రమానికి హాజరై ఎస్ఐఆర్-2026లో కృషి చేసిన బీఎల్ఏలు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. బూత్ స్థాయిలో ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి కార్యకర్తలు, బీఎల్ఏలు, డివిజన్ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ ఎస్ఐఆర్-2026 ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

-తెల్లవారుజామున ఇళ్ల వద్దకు చేరుకున్న దేవునిపల్లి పోలీసులు

-ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మండలం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లను దేవునిపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో ఆశా వర్కర్లు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలకు పాల్పడ్డారని ఆశా వర్కర్లు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశా వర్కర్ల ఇళ్లకు మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో పోలీసులు చేరుకున్నారు. అనంతరం పలువురు ఆశా వర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకుని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. తెల్లవారుజామునే ఇళ్ల వద్దకు పోలీసులు చేరుకుని ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడంపై సంబంధిత ఆశా వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. ఆశా వర్కర్లు ప్రజారోగ్య రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో కీలక సేవలు అందిస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆశా వర్కర్ల ధర్నా కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో కామారెడ్డి మండలం పరిధిలో ఆశా వర్కర్లలో ఉద్రిక్తత నెలకొంది. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ ధర్నా నేపథ్యంలో దేవునిపల్లి పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

## కామారెడ్డి జిల్లాలో చిన్నారులకు ప్రత్యేక నేత్ర పరీక్షా శిబిరం

కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో చిన్నారుల్లో జన్యుపరమైన మరియు ఇతర తీవ్రమైన నేత్ర సమస్యలను తొలిదశలో గుర్తించి, వారికి సకాలంలో వైద్య చికిత్స అందించేందుకు ప్రత్యేక చిన్నారుల నేత్ర పరీక్షా శిబిరాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు మరియు సిబ్బంది సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరాన్ని దోమకొండ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి చెందిన నేత్ర వైద్యాధికారిపి. రవీందర్ పటేల్ నాయకత్వంలో నిర్వహించారు. శిబిరంలో చిన్నారులకు సమగ్ర నేత్ర పరీక్షలు నిర్వహించగా, పలువురు చిన్నారుల్లో వివిధ క్లిష్టమైన జన్యుపరమైన నేత్ర సమస్యలను గుర్తించారు. వాటిలో జన్యుపరమైన కంటి శుక్లం మెల్లకన్ను / కంటి వంకర కనురెప్ప వాలిపోవడం కంటిగుడ్డు చిన్నగా ఉండటం ఐరిస్ కొలోబోమా గుర్తించిన చిన్నారులందరినీ తదుపరి ప్రత్యేక వైద్య పరీక్షలు, అవసరమైన శస్త్రచికిత్స అధునాతన చిన్నారుల నేత్ర వైద్య సేవల కోసం హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆర్.బి.ఎస్.కె కార్యక్రమం ద్వారా రిఫర్ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, చిన్నారుల్లో నేత్ర సమస్యలను తొలిదశలో గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా శాశ్వత దృష్టి లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారుల్లో కంటి సమస్యలు, మెల్లకన్ను, కనురెప్ప వాలిపోవడం, కంటి పరిమాణంలో అసాధారణ మార్పులు లేదా చూపు తగ్గడం వంటి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.చిన్నారులలో నివారించగల దృష్టి లోపాన్ని తగ్గించడం, అవసరమైన వారికి నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించడం కోసం కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బృందం చేస్తున్న కృషి అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు.

## నర్మెటలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు





-గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

నంగునూరు, సెప్టెంబర్ 8(తెలంగాణ పత్రిక);

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామంలోని మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించారు. బోనాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు యాదగిరిగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, చంద్రంగౌడ్, ఉప్పలయ్యగౌడ్, మహేందర్‌గౌడ్, సత్తయ్యగౌడ్, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## షబ్బీర్ అలీనీ కలిసిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి ,సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ నివాసంలో బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీనీ మర్యాద పూర్వకంగా కలిసి గగ్రామంలో పలు సమస్యల గురించి గ్రామ అభివృద్ధి కోసం చర్చించారు వారు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాల ఫలాలు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేయాలని సూచించారని తెలిపారు ప్రజలకు హాస్పటల్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అని తెలిపారన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాత రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతర్ల మోహన్ రెడ్డి, పందిరి రాజిరెడ్డి, చింతకుంట రాజు, మోతె భాస్కర్ రెడ్డి, కమ్మరి గంగారాంలు, రాజేశ్వర్ రెడ్డి, వార్డ్ సభ్యులు శివనూరి నర్సింలు, రొడ్డ లావణ్య బాబు, సదుగు సామెల్, ప్రభాకర్, మహేశ్ మహరాజ్, పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం

-బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) సెప్టెంబర్ 08

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం కల్వకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ కమిషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకు డు గోలి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి డాక్టర్ విజితారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. 420 హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల హక్కులు, సంక్షేమాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, విజయ్ గౌడ్, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్, సీనియర్ నాయకుడు జంగిలి నిరంజన్, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్, చెర్కూర్ సర్పంచులు శ్రీనివాసులు, మాజీ సర్పంచులు జిల్లెల్ల జంగయ్య, తాండ్ర సుశీల,నరసింహ, మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు అలీ, గుమ్మకొండ రాజు, కరోనా ఖాదర్, మిర్చి బండి రామస్వామి, వట్టేపు కిషోర్, తాళ్ల సురేష్ గౌడ్, నాగేష్ గౌడ్, జిల్లెల్ల రమేష్,తుర్కలపల్లి రామకృష్ణ, ప్రభాకర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేరళ తాంత్రిక సంప్రదాయంలో అయ్యప్ప పూజా శిక్షణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 8:

కేరళ సంప్రదాయ తాంత్రిక విధానంలో అయ్యప్ప స్వామి పూజా ప్రక్రియలను పరిచయం చేస్తూ భక్తులు, సాధకులకు పూజా విధానాలపై ప్రాయోగిక అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన కేరళ తాంత్రిక అయ్యప్ప పూజా సమ్మేళనం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, సాధకులు, పూజా విధానాలను అభ్యసిస్తున్న పలువురు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లిలోని ఏవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో సెప్టెంబరు 6,7 తేదీల్లో నిర్వహించిన ఈ సమ్మేళనాన్ని చెంగన్నూరుకు చెందిన మంత్ర విద్యా పీఠం వ్యవస్థాపకులు, తంత్ర గురువు బ్రహ్మశ్రీ టీ.డీ.పీ. నంబూద్రి గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కె. నిరంజన్‌రావు గురూజీ పర్యవేక్షణలో కార్యక్రమాలు కొనసాగాయి. సెప్టెంబరు 6న జరిగిన తొలిరోజు కార్యక్రమాల్లో కేరళ తాంత్రిక సంప్రదాయంలో అయ్యప్ప స్వామి పూజా విధానాలపై సాధకులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. గురు ఆగమనం, గురు వందనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం వివిధ పూజా ప్రక్రియలకు సంబంధించిన ప్రత్యేక ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు విడతల్లో శిక్షణ కొనసాగింది. మధ్యాహ్నం అనంతరం కూడా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం





కేరళ తాంత్రిక సంప్రదాయ పద్ధతిలో అష్టాదశ కలశ పూజ, అయ్యప్ప పడి పూజలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన అయ్యప్ప భజన సంధ్య కార్యక్రమంతో ప్రాంగణం భక్తి వాతావరణాన్ని సంతరించుకుంది. భజనలు, ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమాలతో పాటు భక్తులు, అతిథులను సత్కరించారు. సెప్టెంబరు 7న జరిగిన రెండో రోజు కార్యక్రమాల్లో అయ్యప్ప మంత్రోపదేశ మహోత్సవం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తంత్ర గురువు బ్రహ్మశ్రీ టీ.డీ.పీ. నంబూద్రి గురూజీ ఆధ్వర్యంలో మంత్రోపదేశ కార్యక్రమం నిర్వహించారు. మంత్రోపదేశం అనంతరం గురు పాదపూజ, సన్మాన కార్యక్రమాలు చేపట్టారు. శిక్షణలో పాల్గొన్న సాధకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, సాధకులకు జ్ఞాపికలను అందించారు. రెండో రోజు సాయంత్రం గురూజీతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధకులు ఆధ్యాత్మిక సాధనకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించారు. వివిధ పూజా విధానాలు, ప్రత్యేక సందర్భాల్లో అనుసరించాల్సిన పూజా పద్ధతులు, అయ్యప్ప పడి పూజకు సంబంధించిన అంశాలపై గురూజీ నుంచి మార్గదర్శకత్వం పొందారు. కేరళ తాంత్రిక సంప్రదాయంలో అయ్యప్ప పూజా విధానాలను అధ్యయనం చేయాలనుకునే సాధకులకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగకరమైన వేదికగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కేవలం ఉపన్యాసాలకు పరిమితం కాకుండా నేర్చుకోవడం, సాధన చేయడం, అనుభవించడం, గురు ఆశీస్సులు పొందడం అనే విధానంలో సమ్మేళనాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. పూజా విధానాలను ప్రత్యక్షంగా అభ్యసించేలా పలు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించడం వల్ల సాధకులకు మరింత అవగాహన కలిగిందని తెలిపారు. రెండు రోజుల పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ సమ్మేళనం మంత్రోపదేశ మహోత్సవంతో ముగిసింది.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు అక్రమం

-కాంగ్రెస్ నాయకుల ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

నంగునూరు, సెప్టెంబర్ 8(తెలంగాణ పత్రిక):

బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అక్రమమని ఆ పార్టీ విద్యార్థి విభాగం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కో ఆర్డినేటర్ తప్పెట పరశురాములు, నాయకుడు దాసరి రమేశ్ అన్నారు. సిద్దిపేట 3వ టౌన్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి సంబంధించి ప్రకటనలు చేసినప్పటికీ, వారిపై చర్యలు తీసుకోకుండా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల ద్వారా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల విషయంలో పోలీసులు సమానంగా వ్యవహరించాలని కోరారు. ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. ప్రజా సమస్యలపై అవసరమైతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరో ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. తెలంగాణ



రాష్ట్ర సాధన ఉద్యమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. ఫామ్ హౌస్ ముట్టడికి సంబంధించి ప్రకటనలు చేసిన వారిపై కూడా పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఒకే తరహా ఘటనలపై భిన్నంగా వ్యవహరించకుండా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు




డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, రాజకీయ కార్యక్రమాలకు అవకాశం కల్పించాలని కోరారు. అధికారాన్ని ఉపయోగించి ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని వారు పేర్కొన్నారు. తమ నాయకులను అరెస్టు చేసినప్పటికీ ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-మిర్యాలగూడలో పోలీసులకు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు-

-ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్,

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 8:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై బహిరంగంగా మరణాన్ని కోరుతూ ఆయనకు హాని కలిగించే విధంగా ప్రేరేపించే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య మరియు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ టౌన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు




డిమాండ్ చేశారు. ఈ మేరకు మిర్యాలగూడ 1వ మరియు 2వ పోలీస్ స్టేషన్‌లలో సంబంధిత సీఐ కి పిటిషన్ సమర్పించి, సదరు వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి అందుబాటులో ఉన్న వీడియోలు, ఆడియోలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి, చట్టపరంగా నేరం జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై తగిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కెసిఆర్ భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరం సంపత్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, దైద సత్యం, పునాటి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు విజయ్, గుడిసె దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం,వడ్డేపల్లి శ్రీనివాస్, వార్డు ఇంచార్జ్‌లు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, భూక్య రాంబాబు,దైద వెంకటేష్,షేక్ మస్తాన్, మండలోజు సైదా చారి, ఎల్లుబెల్లి నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు..

తెలంగాణ పత్రిక (సెప్టెంబర్ 08) కల్వకుర్తి

చారకొండ మండలంలోని గోకారం గ్రామపంచాయతీకి చెందిన గోరటి వెంకయ్య ఇటీవల ఆకస్మికంగా మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందజేశారు.ఈ సందర్భంగా జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ.. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పంజుగుల పరుశరాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండల్, నాయకులు రషీద్, గజ్జె శ్రీను, వెంకటయ్య, శ్రీను, రవి, అల్లాజీ, మహేష్, రమేష్, కరుణాకర్, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, సాదిక్ అలీ, మల్లయ్య, సిరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# దమ్మపేటలో కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ







**-ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చావు డప్పులతో కే.సి.ఆర్, తాతా మధు దిష్టి బొమ్మల దహనం**

దమ్మపేట, సెప్టెంబర్ 08, తెలంగాణ పత్రిక

దమ్మపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు చావు డప్పులతో నిరసన ర్యాలీ చేపట్టారు. ర్యాలీ లో కాంగ్రెస్ శ్రేణులు కే.సి.ఆర్, తాతా మధు ల దిష్టి బొమ్మలను దహనం చేయడాని పోలీసులు అడ్డుకొని కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు నడిరోడ్డు పై దహనం చేసి డౌన్ డౌన్ కే.సి.ఆర్ అంటూ నినాదాలు చేశారు. అడ్డుకున్న పోలీసులను పోలీస్ జులుం నశించాలి అని నినాదాలు చేశారు. తదనంతరం వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి దళిత స్పీకర్ పై అమానుష వ్యాఖ్యలు సిగ్గుచేటని, స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచే విధంగా బిఆర్ఎస్ నాయకుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని, స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని, క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సత్యప్రసాద్, జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ డిమాండ్ చేశారు, శాసనసభ స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తగదని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో అభ్యంతరం లేకపోయినా, రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని సీనియర్ మండల నాయకులు పగడాల రాంబాబు, వాసం శ్రీను, బొల్లికొండ నాగేశ్వరరావు, అత్తులూరి వెంకట రామారావు, కూరం అర్జునరావు, గుజ్జుల శ్రీనివాసరావు, చింతలపాటి మురళీ, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, కొవ్వలి వినోద్ కుమార్, వనమాల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రొయ్యల కుమార్ ఈశ్వరప్రగడ నాగభూషణం, చిలకా శ్రీను, జెట్టి వెంకటేశ్వరరావు, కొయ్యల ప్రసాద్ నిరసనను కొనసాగించి ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ పదవిని అవమానించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం ఉపేక్షించకూడదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నశెట్టి చిట్టిబాబు, ముక్తేశ్వరరావు, దేవయ్య, పగడాల కృష్ణారావు, వేముల శ్రీను, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, షేక్ రఫీ, రషీద్, అన్నవరపు నాగేంద్రరావు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెక్కెర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) సెప్టెంబర్ 08

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఇళ్లను సుందరంగా నిర్మించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సూచించారు. కల్వకుర్తి మండలం బెక్కెర గ్రామంలో పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన కలెక్టర్.. ఆయా ఇళ్ల నిర్మాణ పురోగతిని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయి, ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం తదితర అంశాలపై వివరాలు సేకరించారు. నిర్మాణంలో నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అధికారులు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఆకర్షణీయం గా ఇళ్లు నిర్మించుకున్న వారికి అభినందన ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని



ఇందిరమ్మ ఇళ్లను ఆకర్షణీయంగా, సుందరంగా నిర్మించుకుని చక్కగా తీర్చిదిద్దుకున్న పలువురు లబ్ధిదారులను కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో సౌకర్యాలపై ఆరాఅనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, కేంద్రం నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు చిన్నారులకు పౌష్టికాహారం, ఇతర సేవలు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలనగ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు, విద్యాబోధన, పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై మండల విద్యాధికారి శంకర్ నాయక్ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, చక్కగా నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపిడిఓ గీత ,మండల విద్యాధికారి శంకర్ నాయక్, సర్వేర్ హరీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎడజర్ల పల్లి ఆదివాసీల భూమి సమస్య పరిష్కరించండి





- **రెవిన్యూ గిరిధవర్ కు వినతిపత్రం అందించిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...**
- **ఆదివాసీలను భూముల పైకి రాకుండా కత్తులు గొడ్డళ్ళతో అడ్డ పడుతున్న గిరిజనేతరుల పై చర్యలు తీసుకోవాలి.**
- **ఎల్ టి ఆర్ చట్టాన్ని భూ స్థాపితం చేసేందుకే రిసర్వే తెచ్చారు..**

వెంకటాపురం. (నూగురు )సెప్టెంబర్. 08 .

తెలంగాణ పత్రిక ::

ములుగు జిల్లా వాజేడు మండలం లో ఆదివాసీల భూములకు రక్షణ కరువైందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. మంగళవారం వాజేడు రెవిన్యూ గిరిధావర్ స్వామిని కి ఎడజర్ల పల్లి భూమి సమస్య పై వినతి పత్రం అందజేశారు. మండలం లో ఎడజర్ల పల్లి గ్రామానికి చెందిన ఆదివాసీలు సాగులో భూములను కబ్జా చేసి కత్తులు గొడ్డళ్లు చేతబట్టి భూముల్లోకి వస్తే చంపేస్తాం అని రౌడీయిజం చేసే గిరిజనేతరుల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు పెట్టాలని రెవిన్యూ అధికారులను కోరినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. ఆదివాసీలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని వారికీ రక్షణ కల్పించాలన్నారు. సర్వే నెంబర్ 25,32 లలో ఆదివాసీలకు పట్టాలు ఉన్నప్పటికీ గిరిజనేతరులు కబ్జా చేస్తుంటే రెవిన్యూ అధికారులు నిద్రపోతున్నారని అయన మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ ఉంటే వాటిని రక్షనించే బాధ్యత రెవిన్యూ అధికారుల పైన లేదా అన్నారు. ప్రభుత్వ భూములన్నిటిని పలహారం లా పంచుతున్న అధికారుల పైన ఉన్నతధికారుల కు ఫిర్యాదు చేయనున్నట్లు అయన తెలిపారు. త్వరలో జరుగనున్న రెవిన్యూ భూముల సర్వే ఎల్ టీ ఆర్ చట్టాన్ని భూ స్థాపితం చేసేదిగా ఉందన్నారు. రి సర్వే ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వలస గిరిజనేతరుల భూములకు పట్టాలు ఇవ్వడానికే అన్నారు. షెడ్యూల్ ఏరియా లో రి సర్వ్ ద్వారా గిరిజనేతరుల చేత కబ్జా గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాదినం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. షెడ్యూల్ ఏరియాలో ఎన్ని చట్టాలు వచ్చిన ఎల్ టీ ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించే అధికారం ఉండదు అన్నారు. 22 ఏ భూముల జాబితాను విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లో అక్రమ నిర్మాణాలు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా జరుతున్నట్లు ఎంపీడీఓ కృపాకర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చెరుకూరు, మండపాక, వాజేడు వంటి కొన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ ల అనుమతులు లేకుండా వలస గిరిజానేతరులు నిర్మాణాలు చేస్తున్నట్లు ఎంపీడీఓ కు తెలిపారు. అనుమతులు లేని నిర్మాణాలకు యూజర్ పన్ను పేరుతో ఇంటి పన్ను కట్టించడం సరికాదని ఎంపీడీఓ కు వివరించారు. అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకోకుండా పన్నులు కట్టించడం చట్ట విరుద్ధ చర్య అన్నారు. తమ వృత్తి పరమైమ విధివిధానాలు తెలుసుకోకుండా కొందరు పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నట్లు ఎంపీడీఓ కు తెలిపారు. పెసా చట్టం పైన పంచాయతీ కార్యదర్శులకు అవగాహనా కల్పించాలని కోరినట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, నాయకులు తలండి ప్రసాద్, మనోజ్, అశోక్, మల్లి ఖార్జున్, వినోద్, ఏ ఎన్ ఎస్ సోషల్ మీడియా అధికార ప్రతినిధి పాయం అజయ్, తదితరులు పాల్గొన్నారు..

# మొకం చాటువేసిన చారు బాయి బీడీ యాజమాన్యం

**-సెప్టెంబరు22కు చర్చలు వాయిదా**



కామారెడ్డి, సెప్టెంబర్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చారు బాయి బీడీ కంపనీ నిజామాబాదు హెడ్ ఆఫీసు పరిధిలో, నడి పల్లి సెంటర్, బొమ్మ న్ దేవునిపల్లి,అంబం,నీల సెంటర్, పోతంగల్, కోటగిరి, గ్రామల బీడీ కార్మికులు, గత,10,నుండి,20,సంవత్సరాల పాటు చారు చాయి బీడీ కంపనీ లో పనిచేస్తు,చారు బాయి బీడీ కంపనీ, చేతినిండా పని ఇవ్వ క,పోవడం, నేలలో 26,రోజుకు పని ఇవ్వకపోవడం, ప్తై,కంపనీ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు పెట్టడం, పూవ్వ,ముతులు,బీడీ కావాలి, చాట్ చేయడం ద్వారా వీరు పెట్టె ఇబ్బందులు తట్టుకోలేక, గత సంవత్సరం,2025,జూలై లో కంపనీ కి,కార్మికులు రాజీనామాలు చేయడం జరిగింది, వీరికి, 10, సంవత్సరాల పాటు బీడీ చేసిన వారికి,120,188,రూ,20,సంవత్సరాల పాటు చేసిన వారికి,1500,నుండి,2000,వరకు సర్వీసు డబ్బు లు,కార్మికుల కు చెల్లించడం ద్వారా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, ప్తై చారు బాయి బీడీ కంపనీ కి,యాజమాన్యం సంఘం పిర్యాదు చేయడం జరిగింది, యాజమాన్యం సంఘం అధ్యక్షులు, చారు బాయి బీడీ కంపనీ కార్మికులకు సర్వీసు డబ్బు తక్కువ ఇవ్వడం సరికాదని చెప్పిన, చెప్పడం జరిగింది, అధ్యక్షులు మాటలు పెడచేవున పెట్టడం ద్వారా, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ,2025,జూలై న నిజామాబాదు జిల్లా లేబర్ కమిషనర్కి పిర్యాదు చేయడం జరిగింది, జిల్లా లేబర్ కమిషనర్ శ్రావణి గారు చోరువతో ఈ రోజు చారు బాయి బీడీ కంపనీ చర్చలు పిలవడం జరిగింది, ప్తై యాజమాన్యం ఈ రోజు కార్మికులు రాకను చూసిన చారు బాయి బీడీ యాజమాన్యం, మొకం చాటు,వేసి,రాకపోవడం తో చర్చలు, సెప్టెంబరు,22,నాటికి వాయిదా పడింది, సెప్టెంబరు22,నాటికి అయిన ఈ కార్మికులకు తగు న్యాయం చేయాలని, బీడీ కార్మికులకు,చట్ట ప్రకారం వచ్చే సర్వీసు డబ్బు లు,ఇవ్వాలని, బీడీ టేకేదార్ల కు,పెట్టిన 3,లక్షల డిపాజిట్ లు ,తిరిగి టేకేదార్ల కు ఇవ్వాలని,ఈ కార్మికుల కు జరిగిన అన్యాయం, ఏ,ఇతర కార్మికుల కు కాని బీడీ టేకేదార్ల కు జరుగు కూడదు అని,ఇప్పటి క్తైన ప్తై యాజమాన్యం ప్తై,లేబర్ అధికారి,జిల్లా కలెక్టర్ తగు న్యాయం చేయాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, కోరి నారు చేశారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కోషదికారి, స్తైయ్యద్, జిల్లా కార్యదర్శి, వేణు,బొమ్మ న్ దేని పల్లి, అంబం, పోతంగల్, కోటగిరి కార్మికులు పాల్గొన్నారు,

## కామారెడ్డి జిల్లాకు పలువురు ఎక్సైజ్ అధికారుల బదిలీలు



కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు, కామారెడ్డి జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారని ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు అధికారులు నియమితులయ్యారని ఆయన పేర్కొన్నారు.

**బదిలీపై వచ్చిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి:**

బి. శ్రీనివాస్ -- ఏపీఈఎస్, కామారెడ్డి
కె. పోశెట్టి -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్ఓ కామారెడ్డి
ఎం.డి. అక్బర్ హుస్సేన్ -- పీఅండ్ఈఐ, సీపీ సలాబత్‌పూర్
వై. సర్వేశ్వర్ రావు -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్ఓ దోమకొండ
జి. లావణ్య సంధ్య -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్ఓ బాన్సువాడ
వినోద్ రాథోడ్ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్ఓ బిచ్కుంద
చ. మంగమ్మ -- పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్ఓ ఎల్లారెడ్డి
వి. శ్రీనివాసులు -- పీఅండ్ఈఐ, డీటీఎఫ్ కామారెడ్డి
టి. కిరణ్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్ఓ కామారెడ్డి
కె. విజయ సిద్ధార్థ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్ఓ కామారెడ్డి
ఎం.డి. షఫియుల్లా ఖాన్ -- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్ఓ బిచ్కుందఎజిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక



## వెయ్యి రోజుల పాలనలో రేవంత్ రెడ్డి విఫలం

**-కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**



కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. బీఆర్ఎస్ చేపట్టిన 8 రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో వెయ్యి రోజుల పాలనపై చేపట్టిన నిరసనలు విజయవంతమయ్యాయని గంప గోవర్ధన్ తెలిపారు. చివరి రోజు ఈ చెవిటి, గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించామన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన హామీలను వెయ్యి రోజులైనా అమలు చేయలేదని మండిపడ్డారు. 420 హామీలలో తూతూమంత్రంగా ఒకటి రెండు మాత్రమే అమలు చేశారని, ఆరు గ్యారెంటీల అమలుకు జాతీయ నాయకులతో డిక్లరేషన్లు ఇప్పించారని విమర్శించారు. కామారెడ్డిలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో బీసీ డిక్లరేషన్ చేయించి, ఏడాదికి రూ.20 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు బీసీలకు కేటాయిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రమాణస్వీకారం చేసిన రోజే బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మూడేళ్లలో వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని, ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా చనిపోయిన రైతు కుటుంబానికి పది రోజుల్లో బీమా డబ్బులను ఖాతాలో వేయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు 7 నుంచి 8 గంటల పాటు ఉచితవిద్యుత్ సరఫరా చేయడం జరిగిందని ఆయన వివరించారు. రైతులకు చిత్త కరెంటుతో పాటు రైతు బీమా రైతు బంధు పథకాలను అమలు చేయడం జరిగిందని రుణమాఫీ చేయడం జరిగిందని అన్ని రకాలుగా రైతులకు అండగా నిల్చమని ఆయన వివరించారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



కామారెడ్డి ,సెప్టెంబర్ 8 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రానికి చెందిన యూసుఫ్ గారి భార్య పర్వీన్ బేగం అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి యూసుఫ్ గారి భార్య పర్వీన్ బేగం కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/- రూపాయలు ఎల్.ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి పర్వీన్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# మహిళా డిగ్రీ కళాశాల లెక్చరర్ వనజకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం

కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల--కామారెడ్డిలో జువాలజి విభాగాధిపతి అయిన డాక్టర్ కే. వనజ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో పాల్గొని, గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 85 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, ముఖ్య




అతిథిగా భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా డాక్టర్ కే. వనజ గౌరవ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. విద్యా మరియు పరిశోధనా రంగంలో డాక్టర్ కే. వనజ చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల--కామారెడ్డి ప్రిన్సిపాల్ సి. శోభారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం డాక్టర్ కే. వనజను అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించండి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి, సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిపోలీస్ స్టేషన్లోనే జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఇందిరా పార్కు ధర్నాకు బయలుదేరిన ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు, ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ లేప్రసి సర్వే, పల్స్ పోలియో ,ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి, ఎన్సిడి ఆన్లైన్ చేయించకూడదు, స్కూటం డబ్బాలు మోపించకూడదని తదితర టార్గెట్స్ ను రద్దు చేయా



లి, ఆదివారం పండుగలకు సెలవులు, సంవత్సరానికి 20 క్యాజువల్ సెలవులు, ఆరు నెల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయించాలని ఏ అన్న శీపోస్టులలో ఆశలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలి, డిమాండ్స్ అన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 8న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనడానికి కామారెడ్డి జిల్లాలోని ఆశా కార్యకర్తలు బయలుదేరు తుంటే అక్రమంగా ఇండల్లోకి వెళ్లి రాత్రి అర్ధరాత్రి రెండు మూడు గంటల సమయంలో గర్జనంగా తీసు కురావడం పొజిషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు ఆశా కార్యకర్తలైన జ్యోతి, కల్పన, మంజుల, శిరీష, లావణ్య, మంజుల మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, నిజాంబాద్ జిల్లా కమ్మర్పల్లి ఆశాలతో పాటు జిల్లావ్యాప్తంగా మొత్తం 400 మంది ఆశా కార్యకర్తలు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# కరాటే లో ప్రతిభ కనపరుస్తున్న బీబీపేట బాలుడు

కామారెడ్డి ,సెప్టెంబర్ 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తెలంగాణలోని బీబీపేట విద్యార్థి చిట్టబోయిన వంశీ ముదిరాజ్ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. 'ఒకినవా గోజుర్యు కరాటే అకాడమీ' కి ప్రతినిధ్యశీ వహించి రెండు బంగారు పతకాలు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.క్రీడాకారుడిని విజయపథం లో నడిపించిన మాస్టర్లు గునోళ్ల కుమార్, కమిండ్ల నవీన్,సంతోష్,లక్ష్మినర్సు లను గ్రామ పెద్దలు, ఈరోజు మాజీ ఎంపీటీసీ భర్త కొరివి నరసింహులు సీటు తినిపిస్తూ సన్మానం చేసి ఈ విజయానికి ముదిరాజులు ఇంత గొప్పగా సాధించినందుకు మరియు జిల్లా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా కూడా అభినందిస్తూ ఇంకా ఎన్నో విజయాలు సాధించాలి ప్రభుత్వం గుర్తించి బీసీలు లో ముదిరాజులను చిన్నచూపు చూడకుండా అవార్డు వచ్చే అన్నివిధంగా గుర్తించాలని తాజా మాజీ ఎంపీటీసీ నీరజ భర్త నరసింహులు మాట్లాడుతూ ఇలాంటి కరట పోటీలో సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే అందరూ బిబిపేట నుండి బంగారు పథకాలుసాధించినందుకు ఎంతో



ఆనందం ఉందని మరియు ప్రతి ఒక్కరు ఇదే పోటీ కాకుండా కొంతమంది ఆటల పోటీ కొంతమందికేటు ప్రతి ఒక్కలు ఒక్కొక్క గోలు ఉండాలని విజయానికి ముందడుగు వేయాలని ప్రభుత్వానికి తెలిసే విధంగా క్రీడ పోటీలు ఉన్నాయి కావున ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కటి ఎంచుకొని పెద్ద స్థాయిలో ముందుకెళ్లాలని బిసి వర్గంలోకి నుండి కోరడం కోరుకుంటున్నాం అలాగే తల్లిదండ్రులకు వ్యవసాయం చేస్తున్నారు అయినా పిల్లలు ఎదగాలని వ్యవసాయం చేస్తూ నా కొడుకు ఎదగాలని ప్రతి రూపాయి కూలి పని వెళ్లి చదివించినందుకు ఫలితం దక్కాలని ప్రభుత్వం కూడా గుర్తించాలని ఇట్లాంటి వాళ్ళు ఉండడం వల్ల ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా ఈ స్ఫూర్తిని పిల్లలకు నేర్పించాలని తాజా మాజీ ఎంపీటీసీ కొరివి నర్సింలు మాట్లాడుతూ విజయానికి ముందడుగు వేయాలని కోరడం జరిగింది ఇట్లు జై ముదిరాజ్ జై పెద్దమ్మ తల్లిప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# కామ్రేడ్ చినపంగి నర్సయ్య సేవలు మరువలేనివి

**-బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08,పెన్ పహాడ్ :

పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకుడు కామ్రేడ్ చినపంగి నర్సయ్య మృతి బడుగు, బలహీన వర్గాలకు, కార్మిక, వ్యవసాయ కుటుంబాలకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న అన్నారు. నర్సయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా లచ్చిమల్ల వెంకన్న తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, నర్సయ్య సతీమణి చినపంగి పూలమ్మతో పాటు కుమారులు చినపంగి సతీష్ కుమార్, చినపంగి మనోహర్, చినపంగి తీర్పయ్య, నీలావతిని పరామర్శించారు.కామ్రేడ్ చినపంగి నర్సయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చినపంగి గోపయ్య అడుగుజాడల్లో చిన్ననాటి నుంచే ఎర్రజెండా ఉద్యమంలోకి వచ్చారని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా, డీవైఎఫ్ఐ యువజన నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాలు, ప్రజల సమస్యలపై జరిగిన అనేక ఉద్యమాల్లో నర్సయ్య ప్రధాన భూమిక పోషించారని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన క్రీస్తు శేషులు తాడూరి అంజమ్మ కుటుంబ సభ్యులను కూడా లచ్చిమల్ల వెంకన్న పరామర్శి



ంచారు. కుటుంబ సభ్యులు తాడూరి వెంకన్న, తాడూరి పవన్ కుమారులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంజమ్మ మంచి తనానికి, మానవత్వానికి నిదర్శనంగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ చినపంగి తీర్పయ్య, వార్డు సభ్యులు కొండమీది వెంకన్న, మునగలేటి వెంకన్న, మునగలేటి నాగయ్య, చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం

తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 8) హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తాతా మధు, నవీన్‌రెడ్డిలను ఎమ్మెల్సీ పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ వంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అన్నారు. అలాగే మాజీ సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగుల నర్సింహారెడ్డి, కొత్త రవిగౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

